# అంతరంగం

కుటుంబాన్ని కోల్పోయిన ఒక కార్డియాలజిస్ట్ కల్పిత గాథ



రోహిత్ కట్ట

**ఆదిత్య అంతర్ముఖం**

**ఆదిత్య అంతర్గతం**

**ఆదిత్య అంతర్మధనం**

**ఆదిత్య అంతర్యుద్ధం**

**అసలు ఆదిత్య ఆంతర్యమే ఈ ....**

# అంతరంగం

**కుటుంబాన్ని కోల్పోయిన ఒక కార్డియాలజిస్ట్ అంతరంగం లో జరిగే ఒక కల్పిత గాథ**

**రచయిత – రోహిత్ కట్ట**

**నిజమైన సంఘటనల ఆధారంగా**

# 1. జాహ్నవి, ఆకాంక్ష

**అక్టోబర్ 10,2012.**

తెల్లవారు జామున..

అబబ... తొమ్మిది అయ్యింది. ఈయన ఇంకా లేవలేదేంటి?" అని జాహ్నవి చిరాకుగ అనుకుంటూ, నిద్రపోతున్న ఆదిత్య ని లేపడానికి ప్రయత్నిస్తుంది.

"ఆదిత్య.... ఆదిత్య... ఫోన్ వస్తుంది, హాస్పిటల్ నుంచి ఏదో అర్జెంటు కేసు అంట.. ప్చ్..లెగువు ఆదిత్య... ఎమర్జెన్సీ అంట" ఆ మాటలకూ మెలుకువ వచ్చినా ఆదిత్య..

"గుడ్ మార్నింగ్ జాను... అక్కి లేచిందా?"

"ఆ.. స్కూల్ కి రెడీ కూడ అయిపోయింది. నేను వెళ్లి డ్రాప్ చేసి వస్తానులే హాస్పిటల్ కి నువ్వు వేళ్ళు తొందరగా"ఆ మాటలు విన్న ఆదిత్య బద్ధకంతో

"అబ్బా! అంత అర్జెం టా?..."

"ప్చ్ పాపం గంట నుంచి కాల్ చేస్తూనే వున్నరంటే అర్ధం చేస్కో, లేచి వేళ్ళు తొందరగా నేను అక్కి ని డ్రాప్ చేసి డైరెక్ట్ గ హాస్పిటల్ కి వచ్చేస్త..." అని అక్కిని తీసుకొని ఇంటినుంచి వెళ్లిపోయింది జాహ్నవి

3 గంటల తరువాత

ఆపరేషన్ పూర్తి చేసుకొని ఆపరేషన్ థియేటర్ నుంచి బయటకి వచ్చి జేబు లో ఉన్న ఫోన్ తీసి చూడగా... 25 మిస్సిడ్ కాల్స్ ఎవరా అని చూస్తే అన్ని జాహ్నవి కాల్స్, ఏమైంయిందో ఏంటో అనుకుంటూ వెంటనే కాల్ చేసాడు.

కాల్ లిఫ్ట్ చేసి ఎవరో మగ గొంతుతో “హలో”అంటారు.

అప్పుడు ఆదిత్య.. “హలో? ఎవరండీ?” అని సందేహంగా అడిగాడు ఆదిత్య

“బాబు ఎన్ని సార్లు కాల్ చేయాలి అయ్యా... నువ్వు ఇంకా ఎత్తవేమోనని బాడీస్ ని మోర్చారీ కి పంపబోతున్నాం.”అప్పుడు ఆదిత్య ఆశ్చర్యం తో

“మొర్చేరీ కా? ఎవరు మీరు? ఎవరి బాడీస్? అయినా జాను ఫోన్ మీ దగ్గర ఉందేంటి?” అని ఆదిత్య కంగారుగ అడుగగా

“ఓ.. నీకు ఇంకా తెలియదా...? మీ ఆవిడకి యాక్సిడెంట్ అయింది, పక్కనే స్కూల్ పిల్ల కూడ ఉంది మీ కూతురునుకుంట, ఇద్దరు స్పాట్ లోనే చనిపోయారు. ఆ విషయం చెప్పడానికే పొద్దునుంచి కాల్స్ మీద కాల్స్ చేస్తున్నాం, నువ్వేమో ఎత్తకపోయే...” అని యటకారంగా సమాధానం ఇచ్చాడు ఆ పోలీస్ ఆయన”

“వాట్? ఎం మాట్లాడుతున్నరు మీరు? అసలు ఎవరు మీరు?” అని అడిగాడు ఆదిత్య ఆశ్చర్యం తో

“బాబు నేను బంజారా హిల్స్ CI ని.. నీకు నమ్మకం లేకపోతే గాంధీ హాస్పిటల్ మోర్చారీకి వెళ్లి తెలుసుకో.. ఆ ఇంకోటి వెళ్ళేటప్పుడు మా దగ్గరకి వచ్చి మీ ఆవిడా వస్తువులు ఉన్నయ్ తీసుకెళ్ళు”

” అని పోలీస్ అయన కోపంగా అనేసరికి

పోలీస్ అయన మాటలు విన్న ఆదిత్యకి ఎం అర్ధం కాలేదు. "చనిపోటం ఏంటి? ఇప్పుడే వస్తా అని వెళ్లారు కదా? నేను వెళ్లుంటే ఇద్దరు బ్రతికేవాళ్లేమో? అసలు నా జీవితం ఏంటి ఇలా తయారైంది? ఆలా రకరకాల ఆలోచనలు ఆదిత్యకి వస్తుండగా...

ఇంతలో పోలీస్ అయన.. "బాబు.." అని గట్టిగ అరవగా... ఉలిక్కిపడ్డ ఆదిత్య వెంటనే

"అయ్యో! ఇదంతా నిజామా.. వొస్తున్న ఇప్పుడే" అని కంగారుగ అన్నడు ఆదిత్య

ఆ మాటలు విన్న ఆదిత్య, కోపంలో గట్టిగ నర్స్ అని అరవడంతో, ఆదిత్య అరుపు విన్న నర్సులు అందరూ ఉన్నటుండి ఆపరేషన్ థియేటర్ దగ్గరకి వచ్చారు.

"నాకోసం పోలీస్ వాళ్ళ నుంచి కాల్ వచ్చిందా?" అని ఆదిత్య అరవగా

"వచ్చింది డాక్టర్, ఏదో కేసు గురించి అనుకుంట" అని కంగారుగా చెప్పింది రిసెప్షనిస్ట్

"మరి ఎందుకు పిలవలేదు నన్ను?"

"మీరే కదా డాక్టర్, ఆపరేషన్ లో ఉన్నపుడు డిస్టర్బ్ చేయొద్దు అన్నరు"

"పిచ్చా నీకు? అక్కడ జాహ్నవి అక్కికి యాక్సిడెంట్ అయిందట. ఎం చేయమంటావ్ ఇప్పుడు?"ఆ మాటలు విన్న రిసెప్షనిస్ట్..

"అయ్యో! సారీ డాక్టర్, ఆ విషయం కాల్ చేసినా అతను చెప్పలేదు, ఏదో కేసు గురించి మీతో మాట్లాడతాను అన్నరు. డాక్టర్ ఆపరేషన్ లో ఉన్నరండి అయిపోయాక చెప్తాను అన్నను అంతే, నిజంగా నాకేమి తెలీదు డాక్టర్. సారీ..."

ఇంతలో డాక్టర్.. అంటూ డాక్టర్ అనిల్ పరిగెత్తుకుంటూ ఆదిత్య దగ్గరకి వచ్చి

"రెండో వార్డ్ పేషెంట్ లక్ష్మికి కార్డియాక్ అరెస్ట్ వచ్చింది డాక్టర్ అర్జెంటుగ రండి" అన్నడు ఆలుపుతో

"నువ్వు చుస్కో అనిల్, నేను అర్జెంటుగ వెళ్తున్న"

అని కంగారుగా అక్కడ్నుంచి పరిగెత్తుకుంటూ వెళ్ళిపోయాడు ఆదిత్య.

గాంధీ హాస్పిటల్ మోర్చారీకి వెళ్లి చూడగా.. అక్కి జాను మృతదేహాలు స్ట్రెచర్ మీద వున్నయి. ఆదిత్య ఆశ్చర్యంతోనే వాళ్ళ దగ్గరకి వెళ్లి చూసి బాధ తట్టుకోలేక కింద పడిపోయాడు. కళ్ళు ఎర్రగా అయిపోయాయి కానీ చుక్క కన్నీరు కూడ కార్చలేదు ఆదిత్య. 2,3 గంటల్లో తన జీవితం తలకిందులు అవుతుందని ఎప్పుడు ఆలోచించలేదు ఆదిత్య, తాను కూడ డాక్టర్ కదా, ఏమైనా ఛాన్స్ ఉందేమో అని అక్కి జాను దేహాలని పరిశీలించాడు. కానీ తలకి బలమైనా గాయం అవ్వడం తో ఇంక ఎం చేయలేము అని తెలుసు కొని... అక్కడే కింద పడిపోయాడు. కొంచం సేపు తరువాత స్నేహితులు విషయం తెలుసుకొని హాస్పిటల్ కి రావడం, తర్వాత రోజు అక్కి జానులకి అంత్యక్రియలు చేయడం..

అన్ని జరుగుతున్నయి కానీ ఆదిత్య మాత్రం ఎవరితో ఒక్క మాట కూడ మాట్లాడకుండ, ఒక చుక్క కన్నీరు కూడ కార్చకుండ, కొండంత బాధ ని గుండెలోనే దిగమింగుకొని లోపలే మదన పడుతూ, ఒంటరిగ తన బెడ్ రూమ్ లోనే రోజుల పాటు కూర్చొని ఉండేవాడు.

ఎవరు ఫోన్ చేసినా లిఫ్ట్ చేసేవాడు కాదు, ఎంత మంది బ్రతిమాలాడటానికి వచ్చినా ఎవరితో మాట్లాడే వాడు కాదు, సరిగ్గా తినేవాడు కాదు, ఎప్పుడు నిద్రపోయేవాడో ఎప్పుడు లేచావాడో కూడ ఎవరికీ తెలీదు.

పని మనిషి పద్మ, ఆమె భర్త వాచ్మెన్ రామయ్య కూడ ఆదిత్య ఇంట్లోనే వుండేవాళ్ళు కానీ.. వాళ్ళు కూడ నెలకి ఒకటి రెండు సార్లు మాత్రమే చూసేవారు. పద్మ భోజనం కోసం తలుపు తడితే తలుపు దగ్గరే పెట్టి వెళ్ళిపోమ్మనే వాడు ఆదిత్య.

# 2. ఆదిత్య

డాక్టర్ **ఆదిత్య**, కార్డియాలజిస్ట్ అనగా గుండె జబ్బులు నయం చేసే వైద్యుడు. అతని భార్య పేరు జాహ్నవి తను కూడ డాక్టరే, వాళ్ళిద్దరికీ ఒక కూతురు, పేరు ఆకాంక్షా. ఆదిత్యకి ఎవరు లేరు కూతురు, భార్య తప్ప.  చిన్నప్పుడే తల్లిదండ్రులు కారు ప్రమాదం లో చనిపోవడం తో కుటుంబానికి దగ్గర బంధువు అయినా శ్రీనివాస రావు గారి దగ్గరే పెరిగాడు. తన కూతురన్న భార్యన్న ఆదిత్యకి ఎనలేని ప్రేమ.

వందల కోట్ల ఆస్తులున్నా... చిన్నప్పటినుంచి ఒంటరిగా పెరిగాడు. జీవితం లో ఎన్ని ఒడుదుడుగులు ఉన్న వాటి నుంచి ఇదొక విషయం తెలుసుకొని, తనకంటూ తాను సమాజం లో ఒక స్తానం ఉండాలి అనుకునేవాడు.

ఆదిత్య బాల్యం మొత్తం ఒక చిన్న ఊరులోనే గడిచిపోయింది. తల్లిదండ్రులు లేరన్న కలత తనని వదిలి ఎప్పుడు వెళ్ళలేదు, అనుక్షణం తన తల్లితండ్రులు గురించే ఆలోచించే వాడు. చదువు లో ముందు ఉండే వాడు కానీ ఎప్పుడు సంతోషంగా ఉండే వాడు కాదు.

ఉండటానికి లంక అంత ఇల్లు ఉన్న, తన గది లో ఒక మూలన కూర్చొని తనకు తానే ఏదోకటి ఆలోచించుకుంటూ ఉండేవాడు. ఒకటి రెండు సార్లు శ్రీనివాస రావు గారు కూడ అందరితో కలవమని చెప్పేవారు, కానీ ఆదిత్య ఎప్పుడు ఒంటరిగ ఉండే వాడు. ఎక్కువ ఎవరితో కలిసే వాడు కాదు.

చిన్నప్పటినుంచి ఎప్పుడు ఆటలు ఆడేవాడు కాదు, తనకు దెబ్బతగిలితే తనని చూసుకోడానికి అమ్మ లేదు. తప్పు చేస్తే దండించడానికి నాన్న లేరు, తాను ముచ్చట్లు చెప్తే వినడానికి ఎవరు లేరు. శ్రీనివాస రావు గారు ఉన్న కానీ తల్లితండ్రులు లేని లోటు తీర్చ లేరు కదా. అలా ఎన్నో విషయాలు తనని జీవితపు ఆనందాలు నుంచి దూరం చేసాయి. స్నేహితులున్న కూడ వాళ్ళతో ఎక్కువగా మాట్లాడేవాడు కాదు. అవసరమైనంతవరకే మాట్లాడేవాడు.

అలా ఊరిలోనే ఇంటర్మీడియట్ పూర్తి అయ్యాక. తనకి నచ్చిన చదువు హైదరాబాదుకు వెళ్లి చదువుకోమని శ్రనివాస్ రావు బాబాయ్ అనడం తో, ఆదిత్య సరే అని తనకు నచ్చిన కోర్సు చేయడానికి హైద్రాబాదు కి వచ్చాడు నచ్చిన కాలేజీ లో చేరాడు, తనకు డాక్టర్ అవ్వాలని చిన్నప్పటినుంచే కోరిక ఉండడంతో ఎంబీబీస్ లో చేరాడు. ఎంబీబీస్ లో చేరాక తన బాధ పోవడమే కాకుండా కొత్త జీవితం మొదలైనట్టు అన్పించింది ఆదిత్య కి..

అలా ఎంబీబీస్ చదువుతుండగా జాహ్నవి పరిచయం అయింది, తను కూడ అదే తరగతి కావడం అదికాక ఇద్దరికీ చదువులో పోటీఉండటం తో మార్కుల మధ్య మొదలైన పరిచయం మొదట స్నేహానికి తర్వాత ప్రేమకి ఆ తర్వాత పెళ్ళికి దారితీసింది.

ఎంబీబీస్ చదుతున్నపుడే తనకి గుండె జబ్బుల చికిస్త సంబంధించినా శాస్త్రం మీద ఇష్టం కలిగింది. అలా కొన్ని ఏళ్ళ కృషి తరువాత చివరికి తనకు నచ్చినా కార్డియాలజిస్ట్ అయ్యాడు.

చదువు అయిపోయాక ఇద్దరు కలిసి ఒక హాస్పిటల్ కట్టుకున్నరు. దాంట్లో కార్డియాలజిస్ట్/ చైర్మెన్గ ఆదిత్య, హౌస్ సర్జన్గ జాహ్నవి పని చేసుకుంటున్నరు. సొంత ఇల్లు, వాళ్ళకంటూ రెండు కార్లు, అలా బాగా చదుకొని ఇద్దరు మంచిగా స్థిరపడ్డారు. ఆకాంక్ష పుట్టినా తరువాత, తన జీవితంలో పాత చీకటి రోజులు గడిచిపోయాయి, ఇకపై వచ్చేవి అన్ని మంచి రోజులని అనుకున్నడు ఆదిత్య.

కానీ ఒక్కరోజు లో తాను కన్న కలలన్ని ఆవిరైపోయాయి..

# 3. శ్రీనివాస రావు

అలా కాలం గడిచిపోతుండగా.

4 నెలల తర్వాత...

ఉదయం 9 గంటలు

అప్పుడే నిద్ర లేచి, తన రూమ్ బాల్కనీ వెలుతురు లో కూర్చొని వున్నడు ఆదిత్య. ఇంతలో పని మనిషిని తలుపు తట్టి.. బాబు?... బాబు?. ఆదిత్య ని పిలవగ

“ఏంటి పద్మ?”

“బాబు... శ్రీనివాస రావు గారు వచ్చారండి.”

“ఆ వస్తున్న... టీ కాఫీ ఏమైనా ఇవ్వు బాబాయ్ కి” అని బదులిచ్చాడు ఆదిత్య

“సరే బాబు”

కొంచం సేపు తర్వాత

పాత బట్టలు వేస్కొని చాల బాధగా, జబ్బు పడినా వాడి లాగ, సరైనా తిండి లేకుండా నిద్రలేకుండా, దిగాలుగా బాల్కనీ లో వున్న శ్రీనివాస రావు గారి దగ్గరకి వచ్చి “బాబాయ్” అని పిలిచాడు నీరసంగా.

బయటకి చూస్తున్న శ్రీనివాస రావు గారు ఆదిత్య పిలుపు విని “ఆ ఆదిత్య అంటూ”ఆదిత్య వైపు తిరిగాడు. అలా ఆదిత్య ని చూసి..

“ఏంట్రా ఇది?”

“ఎం లేదు బాబాయ్, ఎలా వున్నరు మీరు?”

“నేనా? బగాలెనురా. నిన్ను ఇలా చూసాక నేను ఎందుకు బాగుంటాను. అయినా ఏంటి ఇది? నాకు తెలుసు నువ్వు ఎంత బాధలో ఉన్నవో. అయినా, ఇన్ని రోజుల? అన్నయ ఫోన్ చేస్తే కాల్స్ లిఫ్ట్ చెయ్యట్లేదంట. ఇంకా లాభం లేదని నేనే వచ్చాను. ఎలా పెంచానురా నిన్ను, ఎన్ని కష్టాలు వచ్చినా ధైర్యంగా ఎదురు నిలుచోవాలని కదా నీకు చెప్పి పెంచింది..”

“ఆ..”

“మరి ఏంటిది... నువ్వు బాధగా ఉంటె, నేను మీ అన్నయ్య ఎలా హాయిగా ఉంటాము. కష్టాలు మనుషులకి కాకపోతే చెట్లకి పుట్లకి వస్తాయా? నేనేం నిన్ను హాస్పిటల్ కి వేళ్ళు అనడం లేదు ... ఎవరితో కలవట్లేదంట.. ఒక పూట తిని ఇంకో పూట తినడం లేదంట?”

“అదేం లేదు బాబాయ్”

“పద్మ చెపుతూనే వుంది నీ గురించి, ఇలా ఉండకూడదు ..... అన్నయ్య వస్తాడు లే రేపు.. కొన్ని రోజులు ఉంటాడులే నీతో, వాడితో నైనా మాట్లాడు. లోపల లోపలే బాధ పడితే బాధ పెరిగిద్ది తప్ప తగ్గదు. లేకపోతే రా ఊరికి వెళ్ళిపోదాం. కొన్ని రోజులు అక్కడేవుండి, మనసు మారాక తిరిగి రావొచ్చు..”

“ఒద్దు లే బాబాయ్... అన్నయ తో నేను మాట్లాడ్తాను లే..”

“ఒకటి గుర్తుపెట్టుకో ఆదిత్య మనతో ఉన్న వాళ్ళందరూ పోయారని మనము పోవాల్సినా అవసరం లేదు, ఏదో ఒక రోజు మనకు నచ్చినట్టు మన జీవితం మారుతుంది ఆదిత్య, మీ పిన్ని చనిపోయాక, నేను కూడ పోతే నువ్వు, అన్నయ ఇలా వుండేవాళ్ళు? కాదు కదా. ఇలా మాత్రం ఉండకు ఆదిత్య నేను చూడలేను” అని ఊరికి వెళ్లిపోయారు శ్రీనివాస రావు గారు

బాబాయ్ మాటలు విన్న ఆదిత్య కి తాను లోపల మధన పడటం ఎవరితో మాట్లాడకపోవడం తప్పు అనిపించింది.. తన కోసం అంత దూరం నుంచి బాబాయ్ రావడం కరెక్ట్ కాదు అన్పించి ఇంక చాలు ఇలా ఉండకూడదు అనుకున్నడు.

మరసటి రోజు తెల్లవారి జామునే.. లేచి.. జాగింగ్ కి వెళ్ళాడు ఆదిత్య..

కొంచం దూరం వరకు బాగానె ఉంది కానీ.. తర్వాత జాహ్నవి తాను కలిసి జాగింగ్ చేస్తునట్టుగానే అనిపిస్తుంది ఆదిత్య కి, జాగింగ్ చేస్తున్నడు కానీ తన ఆలోచనలు మాత్రం జాహ్నవి గురించే వస్తున్నయి. చాలా రోజుల నుంచి బయటకి రాకపోవడం, సరిగ్గా తినకపోవడం వల్ల కొంచం దూరానికి అలసట రావడం మొదలైంది. అలా మాటి మాటికి అలిసిపోడం ఆదిత్యకి నచ్చక మొండిగా ఎంత కష్టమైనా పరిగెత్తాలి అనుకున్నడు. తన ఆలోచనల మీద ఏ మాత్రం నియంత్రణ లేని ఆదిత్య, అలా జాగింగ్ చేసుకుంటూ ఫుట్ పాత్ మీద నుంచి రోడ్ మీదకి వచ్చేసాడు. రోడ్ మీద వెళ్తున్న వాహనాలకు ఎదురుగ వేళ్ళ సాగాడు, ఇంతలో ఎదురు నుంచి వేగంగా వస్తున్న ఒక కారు ఆదిత్య ని బలంగా గుద్దింది.

ఇంతలో అక్కడున్న జనం అందరూ ఆదిత్య చుట్టూ గుమ్మిగుడారు. రోడ్ అంత రక్తం. అందరూ అలా ఆదిత్యనే చూస్తూఉండగా ఆదిత్య ఫోన్ రింగ్ అయ్యింది.

ఆదిత్య చుట్టూ గుమ్మిగూడిన వాళ్లలో ఒకతను ఫోన్ ఎత్తి, "హలో"అనగా

"డాక్టర్ ఆదిత్య?"

"ఆదిత్య కాదు వాసు ది మేస్త్రి" అని చెప్పాడు తాపీగ

"వాసు ఆ.. ఏయ్ ఎవడ్రా నువ్వు? అన్నడు అనిల్ కోపంగా

"చెప్పాకదరా ది మేస్త్రి అని, నువ్వు ఎవడ్రా?" ఆ మాటలు విన్న అనిల్ కోపంతో

"ఈ ఫోన్ ఆదిత్య ది కదా నువ్వు ఎవరు?"

"ఓ ఇక్కడ పడిపోయినా వాడు పేరు ఆదిత్య ఆ.."

"పడిపోయాడా? ఎక్కడా?

"ఆ.... మీ వాడు పోయి ఏకంగా కారునే గుద్దాడు"

"వాట్? ఎక్కడ?"

“ట్యాంక్ బండ్ వేమన స్తూపం దగ్గర ఉన్నడు వచ్చి తేసుకుపో”

“సరే వస్తున్న, ఆదిత్యని రోడ్ పక్కకి కూర్చో పెట్టండి”

“సరే నువ్వు రా.. నేను పోత వీడి ఫోన్ తీస్కాని. బాయ్..” అని అక్కడినుంచి పారిపోయాడు వాసు ది మేస్త్రి.

మరసటి రోజు.. ఆదిత్య కి ఆపరేషన్ తర్వాత..

ఆదిత్య వాళ్ళ అన్న శంకర్, వాళ్ళ నాన్న శ్రీనివాస రావు .. ఆపరేషన్ థియేటర్ బయట డాక్టర్ కోసం ఎదురు చూస్తూ ఉన్నడు.. ఇంతలో డాక్టర్ అనిల్ బయటకి వచ్చారు. అప్పటిదాకా కూర్చున్న శంకర్ వెంటనే లేచి.

“ఏమైంది డాక్టర్?”

“శంకర్.. కార్ యాక్సిడెంట్ కదా, కొంచం గట్టిగానే తగిలింది.. తలకి పెద్ద గాయం, బ్లడ్ క్లాట్ అయింది. ప్రాణాలకు ఎం భయం లేదు కానీ”

“కానీ.. ఏంటి డాక్టర్?”

“డాక్టర్ ఆదిత్య, కోమా లోకి వెళ్లిపోయారు. ఎప్పుడు బయటకి వస్తారు అని చెప్పలేం.. ఒక రోజు, వారం, ఏళ్ళు కూడ పట్టొచ్చు. ఏదోక మిరాకిల్ జరిగితే తప్ప డాక్టర్ ఆదిత్య కోలుకోవడం కష్టమే” ఆ మాటలు విన్న శంకర్ నిరాశతో

“ప్చ్...ఈ మధ్యనే ఫామిలీ కూడ కోల్పోయాడు అనిల్, ఇప్పుడు ఇలా?” శంకర్ మాటలు విన్న శ్రీనివాస రావు గారు...

“నువ్వేం కంగారు పడకురా, ఎన్ని ఒడుదుడుగులు వచ్చినా బలంగా నిల్చో మని నేర్పించా వాడికి, టైం పట్టొచ్చు కానీ కచ్చితంగా మాములు మనిషి అవుతాడు చూడు.”

అలా మాట్లాడుకుంటూ శ్రీనివాస రావు గారు వాళ్ళ అబ్బాయి శంకర్ హాస్పిటల్ నుంచి వెళ్లిపోయారు.

# 4. నక్షత్ర

ఇంతలో....

ఎవరో చిన్నపిల్ల నవ్వు .... ఆదిత్య ఆలోచనలో....

హహ్హాహ్.....డాడీ... నన్ను పట్టుకో చూద్దాం ...హహ...

ఆదిత్య అక్కి గొంతు నాతో ఆడుకుంటుంది..

నాన్న నన్ను పట్టుకోలేవుగ నువ్వు, ఇంతలో జాహ్నవి ఆడుకుంది చాలు కానీ రండి  డిన్నర్ అయిపోయింది.

ఆ కమింగ్ మమ్మీ, అప్పుడు జాహ్నవి మళ్ళీ ఆదిత్యని పిలిచింది “ఆదిత్య?”

ఆదిత్య హఠాత్తుగా.. కళ్ళు తెరిచాడు, ఎవరు కనిపియలేదు. అక్కి ఉండదు, జాను ఉండదు...

ఓహ్! కలా.. అనుకోని, కళ్ళు మూసుకొని మళ్ళీ తెరిచి చూస్తే అంత మసక మసకగ ఉంటుంది, కొంచం సేపటికి బాగానె కనిపించడం మొదలయ్యాక, ఎక్కడున్నడో ఏంటో అని అటు ఇటు చూడగా ఎటు వైపు చూసినా తెల్లని మంచు తెరలాగా ఉంటుంది. ఏదో మంచు లాగ ఉందేంటి అని ఆశ్చర్యంగ చూసాడు, కానీ మంచు కాదు. ఆకాశం, భూమి ఎటు చుసినా లోకం మొత్తం తెల్లగా ఉంటుంది.

ఎక్కడున్నడో అర్థం కాదు ఆదిత్య కి “హలో? ఎవరైనా ఉన్నరా? నేను ఎక్కడున్ననూ? ఎవరైనా హెల్ప్ చేయండి” అని అరిచాడు. ఎం చప్పుడు రాలేదు. అలా చూస్తూ ఉన్నడు కానీ ఎవరు రారు ఎం శబ్దం రాలేదు. “అసలు ఎక్కడున్ననో అని అటు ఇటు నడిస్తేనే కదా తెలిసేది” అని మనసులో అనుకోని, అలా నడుస్తూ ఉన్నడు.

అలా కొంచం సేపు నడిచిన తర్వాత, దూరంగా ఒక చెట్టు కనిపిస్తుంది. ఏంటా? అని చెట్టు దగ్గరకి పరిగెత్తుకుంటూ వెళ్ళాడు ఆదిత్య..



అక్కడ, ఆ చెట్టు కింద ఒక బెంచ్ ఉంది. దాని మీద ఎవరో కూర్చునట్టు అనిపిస్తే వెళ్లి చూసాడు, అక్కడ ఒక 5,6 ఏళ్ళ చిన్న పిల్ల పింక్ వైట్ గౌన్ వేస్కొని దిగాలుగా కూర్చుంది. ఆమెని చూసి షాక్ అయిన ఆదిత్య ఆమె దగ్గరకి వెళ్లి..

"ఓయ్.. ఎవరు నువ్వు? ఇక్కడ ఎందుకు కూర్చున్నవ్?

అని ఆదిత్య ప్రశ్నించగా, ఆ చిన్న పిల్ల ఎం మాట్లాడదు. ఒక సరి ఆదిత్య మొహం అలా చూసి వెంటనే తల తిప్పు కుంటుంది.

సరే ఈసారి మెల్లగా అడుగుదాం అని "పాప ఎవరమ్మా నువ్వు?" అని అన్నాడు ఆదిత్య.

అప్పుడు ఆ చిన్నపిల్ల ఆదిత్య ని చూసి..

“అంకుల్ నా పేరు నక్షత్ర.. నాకు ఎం గుర్తురావట్లేదు అందుకే ఇలా కూర్చున్న. మీరు నాకు సాయం చేస్తారా? అని నక్షత్ర అమాయకంగా అడిగింది

“సాయం ఆ... సరే చేస్తా నక్షత్ర, కానీ నువ్వు కూడ ఒక విషయం చెప్పాలి సరే నా?”

“సరే. ఫస్ట్ నేను..”

“ఆ సరే..”

“నేను ఇక్కడ రోజు ఏదోకటి తాయారు చేస్తూ వుంటాను, కానీ ఈరోజు ఎం గుర్తురావట్లేదు.”

“అవునా, ఎం తాయారు చేస్తావ్ నువ్వు?” అని అడిగాడు ఆదిత్య సందేహంగా

“నిన్నేమో లేక్ చేశా, మొన్నేమో పెద్ద చెట్టు తాయారు చేశా, కానీ ఈరోజు ఎం గుర్తుకు రావట్లేదు. నాకు ఈరోజు, ఒక ఇల్లు చేయాలనీ వుంది.”

“నిన్న లేక్ చేసావా? ఈరోజు ఇల్లు చేస్తావా? ఎలా చేస్తావ్?” అని ఆశ్చర్యంగా ప్రశ్నించాడు ఆదిత్య

“నేను ఎలా అనుకుంటే అలా చేస్తా అంకుల్, అంతే”

“నా చెవిలో ఏమైనా పూలు కనిపిస్తున్నయా?” అని యటకారంగా ఆదిత్య అడుగగ

“చెవిలో ఎం లేవు అంకుల్.  అయినా చెవిలో ఎందుకు ఉంటాయి? పూలు తలలో కదా ఉండేది.” అని అమాయకంగా నక్షత్ర అడగడంతో

“సరే వదిలేయ్ కానీ. అదే ఎలా చేస్తావ్?

“ఆ... ఒక ఇల్లు ఎలా ఉంటుంది చెప్పండి, నేను చూపిస్తాను” అని నమ్మకంగా అంది నక్షత్ర

“ఆ సరే.. ఇల్లు అంటే ఒక చిన్న గుడిసె ఎలా ఉంటుందో చెప్తాను”

"ఆ ఓకే"

"మట్టితో చేసినా నాలుగు గోడలు, ముందు గోడకి ఒక తలుపు, మిగతా గోడలకి చిన్న చిన్న కిటికీలు, పైనా ఎండు గడ్డి తో ఒక కప్పు, అంతే గుడిసె అయిపోతుంది"

"ఓ.. అంతేనా, ఆగండి నేను చూపిస్తా"

"ఆ చూపించు"

నక్షత్ర కళ్ళు మూసుకొని ఏమో ఆలోచిస్తూ ఉంటుంది, ఆదిత్య నక్షత్ర ని చూస్తూ ఉన్నాడు. ఇంతలో హోరునా గాలి వీస్తుంది, మబ్బులు గుద్దుకుంటున్న శబ్దాలు వస్తుంటాయి. ఇంతలో తెల్లగ ఉన్న, ఆ భూమి నుండి మట్టితో చేసిన నాలుగు గోడలు కింద నుంచి పైకి వస్తూ ఉంటాయి, ఆదిత్య కి ఎం అర్ధం కాక అలా గోడలను చూస్తూ నించుంటాడు. ఇంతలో

"అంకుల్? ముందే నా తలుపు ఉండేది"

ఆదిత్య ఎం పలకపోవడం తో అంకుల్ అని గట్టిగ పిలిచింది. "ఆ ఆ..."అంటూ ఆశ్చర్యం నుంచి బయటకి వచ్చి, "ఆ అవును ముందే ఉంటుంది"అంటాడు.

"ఆ సరే" అని "ముందు ఒక తలుపు, మిగతా గోడల మీద చిన్న కిటికీలు" అని మనసులో అనుకుంటూ ఉంటుంది. ఇంతలో కిటికీలు, తలుపు కూడ వచ్చేస్తాయి. మళ్ళీ నక్షత్ర ఆదిత్యనీ పిలిచి, పైనా కప్పు అన్నరు కదా, ఏ కలర్ వేద్దాం.

"ఏదొక కలర్ వెయ్యి" అని నక్షత్ర తో అని, "వామ్మో ఏంటిది" అని మనుసులో అనుకుంటూ అలా శిలలాగా చూస్తుంటాడు ఆదిత్య.

ఇంతలో నక్షత్ర "అంకుల్ అయిపోయింది" అని అనగ, ఆ వింతను చుసినా ఆదిత్య.

"ఓయ్ ఎలా చేసావ్ ఇదంతా?"

"మీరే చెప్పారు కదా..."

“నేను చెప్పానని, చేసేసావా?” అని అడిగాడు ఆదిత్య ఆశ్చర్యంగా

“ఇప్పుడు మీరు చెయ్యండి...”

“నేను చేయాలా? ఎలా చేస్తారు?” అని అడిగాడు ఆదిత్య ఆశ్చర్యంగా

“అనుకోండి అయిపోతుంది”

“అనుకుంటే అయిపోతుందా. వామ్మో! సర్లే అనుకుంట, అవును ఇంతకీ ఎం అనుకోను?”

“ఆ ఒక లేక్ అనుకోండి”

“వామ్మో! అంత పెద్దది వధమ్మా, ఏదైనా చిన్నది చెప్పు”

“ఒక పువ్వు అనుకోండి”

“పువ్వా? ఆ సరే అనుకుంటున్న”

అని కళ్ళు మూసుకొని ఆలోచిస్తాడు ఆదిత్య, కొంచం సేపు అయ్యింది. ఇద్దరు పువ్వు కోసం ఎదురు చూస్తూ వుంటారు, కానీ ఎం కాదు.

“అనుకున్న కానీ, ఎం కాలేదు నక్షత్ర” అని నిరాశగా చెప్పాడు ఆదిత్య

“మళ్ళీ అనుకోండి అంకుల్” అని నమ్మకంగా అంది నక్షత్ర

“ఆ సరే” అని మళ్ళీ కళ్ళు మూసుకొని ఆలోచిస్తాడు, ఎం కాదు.

“అంకుల్ మీరు మేజిక్ చేయలేరా?”

“ఆ? మేజిక్ ఏంటి? నేను ఎంత అనుకున్న రావట్లేదు” అని నిరాశగా చెప్పాడు ఆదిత్య

“ఓ.. అంటే మీకు రాదా?”

“అంటే” అని అమాయకంగా అడిగాడు ఆదిత్య

"సరే నేను చేసి చూపించనా?"

"ఆ.."అనగా మళ్ళీ కళ్ళు మూసుకుంటుంది నక్షత్ర.

మళ్ళీ హోరునా గాలి, మబ్బుల శబ్దం, తెల్లగ ఉన్న లోకం మొత్తం కాగితంలా కాలిపోతుంది, వాతావరణం మారిపోతుంది, కళ్ళు మూసి తెరిచే లోపల ఆదిత్య ఒక పార్క్ లో నించొని వున్నడు.

"ఇదేంటి నక్షత్ర? నన్ను ఇక్కడికి తీసుకొచ్చావు"

"మా నానమ్మ నాకు ఇలా గార్డెన్ గురించి చెప్పింది అంకుల్ అందుకే నాకు ఈ గార్డెన్ అంటే చాలా ఇష్టం, అందుకే ఇది అనుకున్న" అని ఆనందంగా చెప్పింది నక్షత్ర

"నానమ్మా?"

"ఆ... నేను, మా తాతయ్య, నానమ్మతోనే వుంటాను. డాడీ, మమ్మీ ని దేవుడు ఇంకా పిలవలేదు అంట, నానమ్మ చెప్పింది. వాళ్ళు ఇంకా కిందనే వున్నరు." అని అమాయకంగా చెప్పింది నక్షత్ర

"కింద వున్నరా?"

"ఆ అవును, సరే అంకుల్" మా నానమ్మ మేజిక్ రాని వాళ్ళ దగ్గర ఎక్కువ సేపు ఉండొద్దు అని చెప్పింది.

"ఏయ్ ఆగు నక్షత్ర" అని ఆదిత్య అంటుండగానే చిటికెలో మాయం అయిపోయింది నక్షత్ర...

"నక్షత్రా? నక్షత్రా?" అని అరిచాడు కానీ నక్షత్ర జాడ మాత్రం కనపడదు. అలా గమ్మత్తుగ మాయం అయిపోవడం ఏంటో అర్థంకాక భయం వేసి అక్కడ నుంచి ఎలాగైనా వెళ్ళిపోవాలి అని పరిగెత్తుకుంటూ వెళ్తుంటాడు ఆదిత్య.

# 5. ఐశ్వర్య

అలా వెళ్తుండగా...

ఇంతలో మళ్ళీ హోరునా గాలి వస్తుంది. మల్లి ఎవరో రాబోతున్నారని ఆదిత్య కి అర్ధం అయ్యింది. అలా ఆగి చూస్తూ ఉన్నడు. ఇంతలో మళ్ళీ వాతావరణం మారిపోతుంది. కళ్ళు మూసి తెరిచే లోగ ఆదిత్య ఒక హాస్పిటల్ కారిడార్ లో నిలబడి ఉన్నడు. ఆదిత్య వాళ్ళ హాస్పిటలే, డాక్టర్లు, నర్సులు హాస్పిటల్ లో వున్న జనం అటు ఇటు హడావిడిగ తిరుగుతూ వున్నారు. ఇంతలో ఒక నర్స్ సూటి గ ఆదిత్య వైపే వస్తుంది, ఎంతకీ ఆగట్లేదు. అలా ఆదిత్య వైపే వేగంగా వస్తుంటే ఎక్కడ ఢీ కొడుతుందేమోనని ఆదిత్యకి భయం వేసి గట్టిగ కళ్ళు మూసుకున్నడు. తీరా చూస్తే ఆ నర్స్ ఆదిత్య లోపల నుంచి వెళ్ళింది, అలా కళ్ళు మూసుకొని ఒకటి రెండు నిముషాలు అలానే ఉండిపోయాడు. నాలో నుంచి వెళ్లిపోయిందా? అలా ఎలా వెళ్తుంది? అని ఆశ్చర్యంగా అనుకుంటూ ముందుకు రాగ, ఆపరేషన్ థియేటర్ బయట ఎదురుచూస్తూ కుర్చీ మీద ఒక 60,65 ఏళ్ళ దంపతులు బాధగా కూర్చొని వుంటారు. ఇంతలో ఆపరేషన్ థియేటర్ లో నుంచి ఇద్దరు డాక్టర్లు బయటకి వచ్చి, ఆ దంపతులకు ఏదో చెప్తారు. ఆ మాటలు విన్న, ఆ దంపతులు ఇద్దరు అక్కడికక్కడే ఏడవడం మొదలు పెట్టారు.

ఎవరా అని చూస్తే బయటకి వచ్చిన ఇద్దరు డాక్టర్లో ఒకరు అనిల్, ఇంకోరు డాక్టర్ వరుణ్. అప్పుడు ఆదిత్య అనిల్ దగ్గరకి వెళ్లి “ఏమైంది అనిల్? ప్రాబ్లమ్ ఏంటి?” అని అడుగగా అనిల్ అసలు ఆదిత్య లేనట్టుగ ప్రవర్తించాడు. వెంటనే వరుణ్ దగ్గరకి వెళ్లి “వరుణ్ ఏమైంది?” అని అడుగగా వరుణ్ కూడ అంతే అనిల్ ని చూస్తూ వున్నడు కానీ అసలు అనిల్ ని పట్టించుకోనేలేదు. ఆ దంపతుల దగ్గరికి వెళ్లి “ఏమైంది అమ్మ? ఎందుకు ఏడుస్తున్నరు? మీ ప్రాబ్లెమ్ ఏంటి?” అని వాళ్ళదగ్గరికి వెళ్లి అడగగా, ఇద్దరు సమాధానం ఇవ్వలేదు. ఆ దంపతులు పక్కనే ఒక 20,25 ఏళ్ళ అమ్మాయి కూడ కూర్చొని ఉంటుంది. అసలు ఆదిత్య వాళ్ళకి కనిపిస్తున్నడా లేదా? అని, ఆ దంపతులు కళ్ళ ముందు చేతులు

అటు ఇటు ఊపాడు, కానీ అసలు ఎవరు ఆదిత్య అక్కడ ఉన్నట్టు కూడ గ్రహించలేదు. అలానే ఆ పక్కనే వున్న అమ్మాయి దగ్గర కూడ వెళ్లి చేతులు అటు ఇటు ఊపాడు. ఆ అమ్మాయి వెంటనే, కోపంగా అరుస్తుంది.

"ఏంటి చేతులు ఉపుతున్నవ్? ఏమైందంటా? వేళ్ళు అవతలకి.." అని ఆమె అరవగానే దూరంగా వెళ్ళిపోయాడు ఆదిత్య

"నువ్వు కూడ ఈ హాస్పిటల్ లో డాక్టరే కదా?"

"ఈ హాస్పిటల్ నాదేనండి." అని ఆదిత్య అనగా

"అవునా? అయితే నువ్వు కూడ ఇలాంటి చెత్త పనులే చేసి ఉంటావ్ కదా?" అని కోపంగా అంది ఆమె

"అసలు ఏమైంది మీరు ఎందుకు ఏడుస్తున్నరు? ఎవరు వాళ్ళు? అని అమాయకంగా ప్రశ్నించాడు ఆదిత్య

"ఏడవక నవ్వ మంటావా? మీలాంటి వాళ్ళ వల్లే మాలాంటి సామాన్య ప్రజలు కష్టాలు పడుతున్నరు"

"నేనా? నేనేం చేసానండి?"

"ఎందుకు ఇంత చదువుతారండి? మీ చదువులకి, మీ సరదాలకు ఖర్చుపెట్టిన డబ్బు మొత్తం మా దగ్గర వసులు చేయడానికా? మరి బిజినెస్ అయిపోయింది, డాక్టర్ గారు మమ్మల్ని కాపాడండి అని మిమ్మల్ని దేవుడిలాగా చూస్తుంటే మీరు మాత్రం మమ్మల్ని మోసం చేస్తున్నరు" ఆ మాట విన్న ఆదిత్యకి కోపం వచ్చి

"హలో! ఎవరు మీరు? ఇష్టమొచ్చినట్టు మాట్లాడుతున్నరు, అయినా నేను డాక్టర్ అని మీకు ఎలా తెలుసు?"

"నీ గురించి ఇక్కడ అందరికి తెలుసు"

"నా గురించి అందరికి తెలుసా?"

"నీ గురించి తెలుసు, మీ ఆవిడా గురించి తెలుసు, మీ కూతురు ఆకాంక్ష గురించి కూడ తెలుసు.."

"జాను అక్కి ఆ? వాళ్ళ గురించి మీకు ఎలా తెలుసు? ఎక్కడున్నరు వాళ్ళు? ఇక్కడే ఉంటే వాళ్ళని నాకు చూపిస్తారా?"

"ఏంటి చూపించేది? నీకు ఇష్టం వచినట్టు చూపించమంటే కుదరదు. నువ్వేమి మా లాగ చనిపోయి రాలేదు? నీకు నేను చూపించలేను. వాళ్ళు కూడ చూడాలి అనుకుంటేనే నువ్వు వాళ్ళని చూడగలవు"

"చనిపోలేదా? అసలు ఏంటి ఇది? అసలు ఎవరికీ కనిపియనపుడు, నీకు ఎలా కనిపిస్తున్న? నువ్వైనా చెప్పు నాకు అర్ధం కాకా చచ్చిపోతున్న.." అని చిరాకుగా అడిగాడు

"ఆ మాత్రం అర్ధం కాకుండా, నువ్వెలా డాక్టర్ అయ్యావ్ అయ్యా?...చెప్తా విను..

మనుషులు చనిపోయాక వాళ్ళ ఆత్మ శరీరం వదిలి ఇక్కడికి వస్తుంది. నువ్వు చుసిన, ఆ తెల్ల లోకమే, ఈ లోకం. ఇక్కడ ఆకలి వేయదు, దాహం ఉండదు, మనకు నచ్చినట్టు గ ఉండొచ్చు మనకు నచ్చినట్టు గ తిరగొచ్చు. ఇక్కడ ఎవరు వచ్చినా వాళ్ళ గురించి అందరికి తెలిసిపోతుంది.." అని వివరంగా చెప్పింది ఐశ్వర్య

"అవునూ, ఇంతకీ నీ పేరేంటి? నువ్వెందుకు ఇలా ఊహించుకున్నవు?"

"నా పేరు ఐశ్వర్య. నేను బి.కం చేశాను. నాకు చిన్నప్పుడే కాన్సర్ వచ్చిందంట. ఆదిత్య ఇప్పుడు ముదిరి నేను చనిపోయాను"

"ఒహ్హ్! సారీ. నీకు చిన్నపటినుంచి కాన్సర్ వున్నపుడు, మేము ఎం చేసాం? నన్ను ఎందుకు తిడ్తున్నవ్?" అని ఆదిత్య ప్రశ్నించగా

“నేను చనిపోయినా నాలుగు రోజుల దాకా మా అమ్మ నాన్న గారికి చెప్పలేదు మీ డాక్టర్లు. ఆపరేషన్ చేయాలని ఇంకా పది లక్షలు తీసుకున్నరు మా తల్లిదండ్రుల దగ్గర. మాది అసలే మధ్య తరగతి కుటుంబం. అయినా అప్పు చేసి, కూతురు కోసం అని అంత డబ్బు తీస్కొచ్చారు. తీరా ఆపరేషన్ అయ్యిపోయిన తరువాత, “మేము చాలా ప్రయత్నం చేసాం, సారీ అని” అని అబధం చెప్పి చేతులు దులుపేసుకున్నరు. అసలు మీ డాక్టర్లు మనుషులేనా? నేనే లేనపుడు ఎవరి కోసం వాళ్ళకి అప్పు బాధ. జీవితం మొత్తం నాకోసం కష్టపడ్తూనే వున్నరు. నేను పోయాక కూడ కష్టపడుతూనే వుంటారా?

ఎం అనాలి మీ డాక్టర్లని, తిట్టాలా? కొట్టాలా? ఎం చేయలేక ఇలా ఉహించుకొని బాధ పడుతూ వుంటాను.” అని ఐశ్వర్య బాధగా చెప్పింది

“అయ్యాయో.. సారీ ఐశ్వర్య గారు, నాకు తెలీదు ఈ సంగతి తెలిసి ఉంటే కచ్చితంగా ఇలా జరిగి ఉండేది కాదు. దాయచేసి మమల్ని క్షమించండి, వాళ్ళ పని నేను చూసుకుంటాను. మా వాళ్లలో కూడ చాలా మంచి వాళ్ళు వున్నరు, కానీ డబ్బు వాళ్ళని అలా మార్చేస్తుంది. ఎం చేయలేక పోతున్నాం.”

“అయినా, మీరు ఎం చేస్తారు లే, అంత నా కర్మ” అని నిరాశగా అంటుంది ఐశ్వర్య

కొంచం సేపు మౌనం తరువాత..

“అవును, అందరికి ఉహించుకొని చూడగలిగే శక్తులు వున్నయ్ కదా, మరి నాకు ఎందుకు లేవు?”

“మీకు లేవు అని ఎలా తెలుసు?”

“ఇందాక ఒక చిన్న పాప ఒక పువ్వును ఉహించుకొని చూహించమంది, కానీ నేను చేయలేకపోయాను”

“ఓ.. నక్షత్ర ని కలిసారా?”

"ఆ అవును"

"మీకు యాక్సిడెంట్ అయింది కదా, తలకు పెద్ద గాయం అవ్వడం తో మీకు బ్లడ్ క్లాట్ అయ్యి, మీరు కోమా లోకి వెళ్లారు. అంటే మీ శరీరం ఇంకా భూలోకం లోనే వుంది, కానీ మీ ఆత్మ మాత్రం ఇక్కడికి వచ్చింది"

"ఓహో.."

"ఎవరైనా బలంగా కోరుకుంటేనే, ఇలా సాధ్యం అవ్వుతుంది"

"ఓహ్ ఎవరు కోరుకొని వుంటారు?" అని ఆదిత్య ఆశ్చర్యంగా ప్రశ్నించగా

"ఇంకెవరు? మీ భార్య జాహ్నవే" అంటూ నమ్మకంగా చెప్పింది.

"ఆ? తనకి తెలుసా నేను ఇక్కడికి వచ్చానని"

"అయ్యో రామ, నిన్ను ఇక్కడికి తెప్పించిందే తాను కదా?"

"ఐశ్వర్య గారు తన దగ్గరకి నన్ను తీసుకొని వెళ్ళరా? నాకు వాళ్ళు ఇద్దరినీ చూడాలని వుంది"

"కుదరదు డాక్టర్ గారు, వాళ్ళు అనుకుంటూనే మీరు చూడగలరు"

"అదేంటి?" ఆదిత్య అడిగాడు ఆశ్చర్యంగా

"నువ్వు చనిపోయి రాలేదు కదా? వాళ్ళు అనుకుంటేనే వచ్చావు, అలానే వాళ్ళు అనుకుంటేనే చూడగలవు వాళ్ళని"

"ఓహో... సరే అండి"

"సరే నేను వెళ్తున్న" అని చిటికెలో మాయం అయ్యిపోయింది.

మళ్ళీ వాతావరణం తెల్లగా మారిపోయింది. ఎక్కడికి వచ్చాడో అర్ధం అయ్యింది కానీ, ఎందుకో వచ్చాడో అర్ధం కాక అలా కూర్చొని ఆలోచిస్తూ ఉన్నడు.

# 6. కార్తీక్

కొంచం సేపు తరువాత....

దూరంగా ఎవరో పిలుస్తున్నట్టుగ అనిపించింది ఆదిత్యకి, ఎవరా అని చూస్తే ఆదిత్య కాలేజ్ ఫ్రెండ్ కార్తీక్.

ఆదిత్య.. ఆదిత్య.. అని అరుచుకుంటూ ఆదిత్య దగ్గరకి వచ్చాడు. అతన్ని చూసినా ఆదిత్య కొంచం ఆనందంగా కొంచం బాధగా పలకరించాడు. ఆదిత్య గమనించిన కార్తీక్.

“ఏమైంది రా మొహం అలా పెట్టావ్?

“అదేం లేదురా చాలా రోజులు అయ్యింది కదా, నిన్ను చూసి అందుకే”

“చాలా రోజుల తర్వాత చూసినప్పుడు, ఆనందంగా ఉండాలి కానీ ఏడ్పు మొహం ఏంట్రా ఏడుపుగొట్టు వెదవ”

“సరే పోనీ”

“అయినా ఫ్రెండ్ అంటే నువ్వే రా ఆదిత్య, అప్పుడు నన్ను వదల్లేదు, ఇప్పుడు నన్ను వదల్లేదు.

“ఆ అవును అంతే కదా”అన్నడు ఆదిత్య సందేహం గా

“నేను చనిపోయి చాలా రోజులు అయ్యిందా, ఒక్క వెదవ కూడ నన్ను చూడటానికి రాలేదు రా..”.

“ఆ? రాడానికి ఇది ఏమైనా ఫార్మ్ హౌసా...? చావు రా... చావు”

“అదే అనుకో, నువ్వు చూడు నాకోసం వచ్చావ్, మనం ఎంచక్క ముచ్చట్లాడుకోచ్చు ఇంక” అని ఉత్సహంగా అన్నడు కార్తీక్



"ఓహో నీకు అలా అర్థం అయ్యిందా?"

"ఏదోకటి లేవయ్, ఇంకేం సంగతులు" ఆ మాటలు విన్న ఆదిత్య

"ఒరేయ్ నాకంటే ఎవరు లేరు, నీకు మీ మమ్మీ డాడీ, పెద్ద ఫ్యామిలీ ఉంది కదా? నీకు బాధగా లేదా రా?"

"ఎందుకు బాధ?"

"అదే ఎవరు లేకుండా ఇక్కడ ఒంటరిగా"

"తొక్కలో బాధ. ఇక్కడ చూడు ఆకలి ఉండదు, దాహం ఉండదు. ఇష్టమొచ్చినట్టు తిరగొచ్చు, అందమైన అమ్మాయిలు కూడ వున్నారు. కావాలంటే సైట్ కూడ కొట్టొచ్చు ఇంకేం ప్రాబ్లెమ్?"

"అబ్బో ...."

"మరి.. నీకంటే పెళ్ళాం, పిల్ల. వాళ్ళకి చాకిరీ చేసి చేసి చచ్చిపోవడం కంటే ముందే చచ్చిపోవడం బెటర్.. హహ...." అన్నడు నవ్వుకుంటూ కార్తీక్

"ఓరిని.... చూస్తుంటే నువ్వు భూమి మీద కన్న ఇక్కడే ఆనందంగా వున్నవ్ కదా రా.."

"మరి, మనం ఎక్కడున్న హ్యాపీ గానే ఉంటాం అనుకో..."

"మంచిదే..."

"అవును ఇంకేం సంగతులు? ఎలా వున్నరు అందరూ? నేను పైనుండి చూస్తూనే వున్న... వంశి గాడికి ఇద్దరు మగ పిల్లలంట కదా, వాడికి తగ్గట్టే ఉన్నరు ఇద్దరు కూడాను. తినడం, పోవడం ఎప్పుడు అదే పని, వాళ్ళని చూసుకోలేక చచ్చిపోతున్నడు... హహహా..."

"హహహా.... నీ పని బాగుంది రా కార్తీక్, అందర్నీ చూసి నవ్వుకుంటున్నవ్..."

"మరి...రాజురా నేను ఇక్కడ... ఆడిందే ఆట పాడిందే పాట..."

"హహహా...."

"చూస్తూ వున్న అందర్నీ... చిన్న చిన్న కష్టాలు వున్న బగానే వున్నరు లే అందరూ..."

"అందరూ బగానే వున్నరు రా.... నీకె ఇలా అయ్యింది..." అని బాధగా అన్నడు ఆదిత్య

"ఊర్కో రా బాబు, ఇలా ఉండటమే.. బెటర్...నా మాట విని ఇక్కడే వుండు..."

"సరిపోయింది... నువ్వు ఉండమంటే ఉండనిస్తాద ఈ ప్లేస్ నన్ను? మా ఆవిడ పిలిచిందంట, ఇందాకే ఐశ్వర్య చెప్పింది."

"ఎవరు రా ఐశ్వర్య... బాగుంటుందా?" అని ఆశగా కార్తీక్ అడుగగా

"ఊర్కో రా బాబు, నాకే ఎం అర్ధం కాకపోతుంటే. బాగుంటుందా అంట. మా హాస్పిటల్ లో వెదవ డాక్టర్లు ఏదో మోసం చేసారు అంట"

"నువ్వు చెప్పేది. ఆ ఏడ్పు గొట్టు ఐశ్వర్య గురించా? ఒద్దు రా బాబు.. పోయి పోయి దానితోనే మాట్లాడావా? ఎప్పుడు ఏడుస్తూనే ఉంటది. ఆ పిల్ల నా దగ్గరకి వస్తే, ఎందుకు చచ్చిపోయా అనిపిస్తది నాకే.. వామ్మో..."

"హహహా...నువ్వే భలే వున్నవ్ రా కార్తీక్ గ. ఎవడైనా పోతే బాధ పడతాడు నువ్వెంటో ఆనందపడ్తున్నవ్.."

"ఆ మరి...మనం చదివింది ఎంబీబీస్ రా బాబు.. అమ్మాయిలు బాగుంటారని మా నాన్నతో గొడవ పడి మరి జాయిన్ అయితే. టెస్టుల మీద టెస్టులు, నోరుతిరగని వింత వింత పదాలు, మాథ్స్ తప్పించుకున్నాం రా బాబోయ్ ఇంకా హాయిగా ఉండొచ్చు అనుకుంటే. అనాటమీ అంట బయోకెమిస్ట్రీ అంట, పాథాలజీ అంట వామ్మో. మనకు అవసరమా అవన్నీ? మంచిదైంది ముందే పోయా లేకపోతే ఆ సబ్జెక్టులే చంపేసేవి నన్ను" అని నవ్వుకుంటూ అన్నడు కార్తీక్

"హహహహహ......."

"కానీ... ఆదిత్య మనుషులు మానవత్వం కోల్పోయారు రా..."

"ఆ అవును రా.. నాకే తెలీదు కానీ, మా హాస్పిటల్ లోనే చాలా జరుగుతున్నయి."

"నేను ఎలా చనిపోయానో తెలుసారా నీకు?" అని కార్తీక్ ప్రశ్నించగా

"అదే యాక్సిడెంట్ అని తెలుసురా అంతే" అని సంకోచిస్తూ అన్నడు ఆదిత్య

"సరే చెప్తా విను... నేను, రమేష్, అక్షయ్ ఇంకా సాయి గాడు కలిసి మా కారు లోనే కాలేజ్ నుంచి ఇంటికి వెళ్తున్నాం. అయితే అప్పటికే లేట్ అయ్యింది కదా భోజనం చేద్దాం అని ఒక చోట ఆగాము. తిన్నక నేనే డ్రైవింగ్ చేస్తా అని పోయి డ్రైవర్ సీట్ లో కూర్చున్న. మేము తిన్న దాబా నుంచి 4 కిలోమీటర్ల దాక యూ టర్న్ లేదు అన్నరు, అందుకే మేం ముందు వచ్చినా యూ టర్న్ దగ్గరికే రివర్స్ లో వెళ్ళాం. ఇంతలో పెద్ద ట్రక్ ఎదురు గ వచ్చింది. మేం స్లో గానే వున్నాం కానీ హైవే కదా, ట్రక్ వాడు వేగంగా వచ్చేసాడు. అద్దం మొత్తం ట్రక్ హెడ్ లైటు పడి, నేను కంట్రోల్ చేయడానికి కూడ రోడ్ కనపడలేదు. ఇంకేముంది ట్రక్ వాడు గుద్దేసాడు. మిగతవాళ్ళకి చిన్న చిన్న గాయాలు అయ్యాయి, ఎదురు నేనే వున్న కదా, నాకే గట్టిగ తగిలింది. కానీ వెంటనే ప్రాణం పోలా, గట్టి పిండం కదా... హహ..

అయితే వెనక కూర్చున్న సాయి గాడు వెంటనే అంబులెన్సు కి ఫోన్ చేసాడు, గంటన్నర అయినా రాలేదు వాళ్ళు. సర్లే అని బొక్క పడినా కారులోనే, ఒక క్లినిక్ ఏదో ఉంటే వెళ్ళాము. వాడు చిన్న బ్యాండ్ ఎయిడ్ కట్టి, మా దగ్గర ఇంతకన్న ఏమి లేవు వెళ్ళిపోమన్నడు.

సరే అని దగ్గర్లో ఏదో ప్రైవేట్ హాస్పిటల్ ఉందంటే అక్కడికి వెళ్ళాం. ఆ ప్రైవేట్ హాస్పిటల్ వాడు ఒక అరగంట చెక్ చేసి, బ్లడ్ బాగా పోయింది, యాక్సిడెంట్ కేసు, మా వల్ల కాదు. మాకు ప్రాబ్లెమ్ అవుతుంది. మీరు గవర్నమెంట్ హాస్పిటల్ కి వెళ్ళండి అన్నడు. అక్కడ్నుంచి గవర్నమెంట్ హాస్పిటల్ కి వెళ్తున్నమా.... మధ్యలోనే ప్రాణం పోయింది" అని కార్తీక్ వివరణ ఇవ్వగా

"ఓహ్ సారీ రా కార్తీక్, నా వళ్ళ మళ్ళీ ఆ సంగతిని గుర్తు చేసుకున్నవ్" అని ఆదిత్య క్షమాపణకోరాడు

"పోనీ రా ఆదిత్య. ఇప్పుడు బాగానే ఉన్న కదా. మనల్ని ఎవడు ఆపుతాడు? మా నాన్న అమ్మ కూడ కిందనే వున్నరు. ఇంకా హాయిగా ఉండొచ్చు. హహ...  సర్లే కానీ, మీ ఆవిడ మళ్ళీ నాతో మాట్లాడి టైం వేస్ట్ చేస్తున్నవ్ అంటదేమో... హహ.."

"ఎం కాదు లేరా అలా ఎం అనదులే" అని కార్తీక్ కి నవ్వుకుంటూ బదులిచ్చాడు ఆదిత్య

"సరే కానీ.. నేను వెళ్తున్న... తొందరగా వచ్చాయ్ ఇక్కడే ఉందాం.."

"హహ...ఆ సరే సరే, బాయ్ రా...." అని అనందంగా సాగనంపాడు ఆదిత్య

అని తెల్లని శున్యం లోకి మాయం అయిపోయాడు, కార్తీక్.

కార్తీక్ తో మాట్లాడుతూ తాను అడుగుదాం అనుకున్న విషయమే మర్చిపోయాడు ఆదిత్య.. అది ఏంటి అంటే, అసలు జాహ్నవిని ఎలా కలవాలి? తనని ఇక్కడికి ఎందుకు తీస్కొచ్చారు? అని

ఇందాక తన ఫ్రెండ్ వచినట్టు మళ్ళీ ఎవరైనా వస్తారేమో అని ఎదురు చూస్తూ ఉన్నడు ఆదిత్య. ఎవరు రాలేదు, చాలా సేపు అయ్యింది. ఇంక ఎవరు రాలేదు, ఇలా కాదు లే అని. తనే నడుచుకుంటూ వెళ్తూవుంటే ఎవరైనా కనిపిస్తారేమోనని అలా అక్కడ్నుంచి ముందుకు కదిలాడు.

# 7. శ్రీను

అలా కొంచం దూరం నడుచుకుంటూ వెళ్ళాక..

మళ్ళీ హోరునా గాలి వీస్తుంది, మళ్ళీ మబ్బుల శబ్దం, వాతావరణం మారిపోతుంది, మళ్ళీ ఏదో జరుగుతుందని తను ఎక్కడికో వెళ్లబోతున్నడని అర్థం అయ్యింది ఆదిత్య కి....

కళ్ళు మూసి తెరిచే లోగ.. మొత్తం మారిపోయింది...

మిట్ట మధ్యాహ్నం... ఎండలో.. హైవే మీద. ఒక మూలన నిలుచొని వున్నడు ఆదిత్య. రోడ్ మీద లారీలు, బస్సులు, కార్లు వేగంగా వెళ్తున్నయి. కొంచం సేపు అటు ఇటు చూసాడు ఆదిత్య. బండ్ల మీద, కారులో వెళ్లే జనం తననే చూస్తూవుంటారు. ఆదిత్య కి ఎం అర్థం కాదు. తనని ఎందుకు చూస్తున్నరబ్బా? అని అనుకుంటూ ఉండగా, తన కుడి కాలు దగ్గర రక్తం.. తన వెనక నుంచి ఒక రక్తపు దార పారుతుంది. హట్టాతుగా వెనక్కి తిరుగగా...

ఒక 18,19 ఏళ్ళ కుర్రాడు కింద పడిపోయి ఒళ్ళంత భారీ గాయాలతో వున్నడు. ఆ కుర్రోడిని చూసి ఆదిత్య ఆశ్చర్యం లో "హలో... ఎవరైనా రండి, కాపాడండి, చాలా రక్తం పోయింది" అని అరిచాడు కానీ ఎవరు పట్టించుకోలేదు ఇలా కాదు అని రోడ్ మీదకి వెళ్లి వాహనాలని అప్పడానికి ప్రయత్నించాడు. కానీ అన్ని వాహనాలు, తనలో నుంచి వెళ్ళడంతో తన మాటలు, తన అలికిడి కూడ ఎవరికీ వినపడదని. అర్థం అయ్యింది ఆదిత్యకి...

ఇంతలో అటుగ బండి మీద వెళ్తున్న 30,35 మధ్య వయసు గల ఇద్దరు మగవాళ్ళు వచ్చి ఆగారు. వెంటనే వాళ్ళని చూసి, వాళ్ళ దగ్గరికి వెళ్ళాడు ఆదిత్య. వాళ్ళు బండి పక్కకి పెట్టి, ఆ కుర్రోడి దగ్గరకి వచ్చారు. వాళ్ళు ఏమైనా సాహయం చేయబోతున్నరేమోనని వాళ్ళ మాటలు వింటూ ఉన్నడు ఆదిత్య.

ఇంతలో ఒకతను.. "రేయ్..ఏమైందంటావ్?"

"యాక్సిడెంట్ ఏ అనుకుంట రా.." అని ఇంకోతను జవాబు ఇచ్చాడు..

“తలకి గట్టిగానే తగిలినట్లుంది గా..”

“ఆ అదే లారో బస్సో గుదేసినట్టుంది..”

“20,22 ఏళ్ళ కుర్రోడి లాగ వున్నడు. వీడే రాంగ్ రూట్ లో వచ్చి ఉంటాడు”

“ఈ మధ్య ఇదో ఫాషన్ అయిపోయింది రా బాబు. సెకండ్ హ్యాండ్ బండ్లు కొనడం ఇష్టమొచ్చినట్టు తిరగడం. రూల్స్ పాటించరు, పెట్టరు.”

ఇంతలో ఒక పెద్దయన అక్కడికి వచ్చి...

“ఏం అబ్బాయిలు ఎం అయ్యింది? యాక్సిడెంటా?”

“అనుకుంట బాబాయ్”

ఇంతలో ఆ పెద్దయనా ఫోన్ తీసి, వీడియో తీయడం మొదలు పెట్టాడు.

అది చుసినా వాళ్లిదరు “ఏమైంది బాబాయ్? ఎందుకు వీడియో తీస్తున్నవ్?”

“మరి యాక్సిడెంట్ జరిగింది, అని మనోళ్ళకి తెలియాలి కదా?”

“మనోళ్ళా?”

“టీవీ వాళ్ళు రా. ఈ మధ్య టీవీ ఛానల్ వాళ్ళు ఇలాంటి వీడియోలు ఏమైనా తీసి పంపితే, డబ్బులు ఇస్తున్నరు.”

ఆ మాట విన్నక వాళ్ళు కూడ, ఆ కుర్రోడినీ వీడియో తీయడం మొదలుపెట్టారు. అప్పుడు ఆ పెద్దాయన, “రేయ్, నేను పంపిన ఛానల్లకి మీరు పంపకండి. సరే నా?”

“సరే బాబాయ్” అని వాళ్ళు జవాబు ఇచ్చారు...

ఇంతలో వాళ్ళని చూస్తున్న ఆదిత్య కి కోపం వచ్చి “రేయ్ వెదవల్లారా, ఏంట్రా మీరు చేసేది? మనిషి ప్రాణంతో డబ్బులు సంపాదించడం ఏంట్రా? సిగ్గు లేదు రా మీకు? ఛీ..

ఒక 5,10 నిమిషాల్లోనే, 20,30 మంది జనం గుమ్ముగుడారు, ఆ జనంలో సగం మంది తల ఒక ఫోన్ తీసుకొని వీడియోలు తీస్తున్నరు.

ఇంతలో ఒక పెద్ద ఆవిడా అక్కడికి వచింది..

“ఒరేయ్ బాబు, ఎం జరిగింది?”

“ఎవడో కుర్రాడి రాంగ్ రూట్ లో వచ్చి లారీ కింద పడి చనిపోయాడు”

“మరి ఎవరైనా అంబులెన్సు కి ఫోన్ చేసారా?”

అక్కడున్న ఎవరు మాట్లాడలేదు..

“ఏంట్రా ఎం సమాధానం ఇవ్వట్లేదు? చేయలేదా? ఎం మనుషులు రా మీరు.. మనిషి చనిపోతే ఫోటో లు తెస్తున్నరేంటి రా? సిగ్గు లేకపోతే సరి...”

ఇంతలో ఒకతను.. “ఏయ్ ముసల్దానా... అంబులెన్సు కి ఫోన్ చేస్తే వాళ్ళు పోలీసు వాళ్ళని కూడ తీసుకొస్తారు.. వాళ్ళకి సమాధానం ఎవడు చెప్తాడు.. మాకు అవసరమా అదంతా? అంతగా కావాలంటే నువ్వే చేస్కో”

“సరే రా నేనే చేస్తాను. మీ జిమ్మడిపోను”

పక్కనే వున్న ఒకతానికి ఫోన్ ఇచ్చి బాబు, ఇదిగో అంబులెన్సుకి ఫోన్ చెయ్యి అయ్యా, నేను మాట్లాడతాను, అలా అతనికి చెబుతూవుంది. ఇంతలో ఆ కుర్రోడి ప్రాణం పోయింది.

అదిచుసినా ఆదిత్య కంట్లో నీళ్లు తిరిగాయి.

“ఎం మనుషులు రా మీరు? ఇంత దారుణంగా ఉంటారా? ఎవరైనా?” అని వాళ్ళని ఆదిత్య తిట్టుకుంటూ ఉండగా లోకం మళ్ళీ మారిపోయి, తెల్లటి శున్యం అయిపోతుంది. బాధతో, కోపం తో వాళ్ళని తిట్టుకుంటూ అక్కడే కూర్చొని వున్న ఆదిత్యకి, ఇంతలో దూరం నుంచి

ఒక నవ్వు వినిపిస్తుంది, ఎవరా? అని ఆదిత్య చూడగా, చనిపోయినా కుర్రోడు దూరం నుంచి నడుచుకుంటూ వస్తున్నాడు. దగ్గరకి వచ్చాక, అతను..

"డాక్టర్ గారు, మీ మాటలు వాళ్ళకి వినపడవండి. హహహ"

అతన్ని చూసిన... ఆదిత్య కోపం బాధ దిగమింగుకొని..

"సారీ బాబు. నేను ఉంటె నిజంగా ఏమైనా చేసేవాడ్ని. మరీ జనాలు ఇంత దారుణంగా ఉంటారని నాకు తెలీదు."

"పర్లేదు డాక్టర్ గారు, అయిపోయింది గా. అయినా ఇక్కడికి రావడమే మంచిగా అయ్యింది నాకు. అలాంటి మనుష్యులు ఇక్కడ వుండరు, ఒక వేళా అలంటి మనుష్యులు ఇక్కడికి వచ్చిన తరువాత మంచిగా మారిపోతారు."

"చూస్తూ ఉంటే చనిపోడమే మంచిది అనిపిస్తుంది.. ఇంకా ఎన్ని దారుణాలు చూడాలో నేను" అని ఆదిత్య అనుకుంటుండగా

"చాలా వున్నయండి.. నేను ఇక్కడికి వచ్చాక చాలా చూసి హమ్మయ్య చనిపోయా అనుకున్న.."

"అవును ఇతనికి ని పేరేంటి బాబు?"

"శ్రీను అండి"

"శ్రీను అసలు యాక్సిడెంట్ ఎలా అయ్యింది?"

"నేను పొలం లో పని చూసుకొని బండి మీద వస్తున్ననండి. నేను వాళ్ళు అన్నట్టుగ, రాంగ్ రూట్ ఎం రాలేదండి. కరెక్ట్ గానే వెళ్తున్న, కానీ వెనకనుంచి వేగంగా వస్తున్న ఒక లారీ గుద్దేసింది. చిన్న లూనా కదా... ఎగిరి రోడ్ మూలన పడ్డాను. తర్వాత సంగతి మీకు తెల్సిందే."

“సారీ శ్రీను.”

“మీరు ఎం చేస్తారు లెండి డాక్టర్ గారు, జరుగుతూవుంటాయ్. మీరు జాగ్రత్త అండి.”

“సరే శ్రీను..” అని ఆదిత్య తల పైకి లేపి చూసే సరికి శ్రీను మాయం అయిపోయాడు.”

శ్రీను.. శ్రీను.. అని ఆరిసాడు, కానీ ఇంకా అరవడం వలన ఎటువంటి సమాధానం రాదని తెలిసి అరవడం కూడ ఆపేసాడు. అసలు నాకు ఇలాంటి సంఘటనలు ఎందుకు జాహ్నవి చూపిస్తుందో అర్ధం కావట్లేదే అనుకుంటూ ముందుకు కదిలాడు.

# 8. గాజుల సుబ్బారావు

ఇంతలో ఎక్కడ్నుంచో 40,45 వయసు గల ఒకతను పరిగెత్తుకుంటూ ఆదిత్య దగ్గరకి వచ్చాడు. ఆదిత్య దగ్గరకి వచ్చి, ఆదిత్యని అదే విధంగా పైకి కిందకి చూసి..

“డాక్టర్? మీ స్టేతోస్కోప్ ఏది?” అని సందేహంగ అడిగాడు.

అప్పుడు ఆదిత్య ఆశ్చర్యం తో “ఆ? స్టేతోస్కోప్ ఆ ? అసలు ఎవరు మీరు?”

“అయ్యో డాక్టర్, నాకు చిన్నప్పటినుంచి ఒక సమస్య వుందండి”

“ఇంతకీ అసలు ఎవరండీ మీరు? ఇదేమైనా హాస్పిటలా మిమ్మల్ని చెక్ చేయడానికి, అయినా మీ ప్రాబ్లెమ్ ఏంటి?”

“నా పేరు గాజుల సుబ్బారావు, అందరూ గాజులు అంటారండి. అయితే నాకు చిన్నప్పటినుంచి గురక సమస్య వుంది, ఎంత మందికి చూపించినా ఎం లాభం లేదు. మీరు ఇక్కడికి కొత్తగా వచ్చినా డాక్టర్ అని తెలిసి వచ్చాను.”

“ఆల్రెడీ చనిపోయావ్ కదయ్యా..? ఇంక తగ్గాల్సిన అవసరం ఏంటి?”

“అయ్యో! ఇక్కడ వాళ్ళు కూడ తిడుతున్నరండి నా గురక వినలేక.”అన్నడు బాధగ..

“అసలు మీరు ఎలా చనిపోయారు? ముందు ఆ సంగతి చెప్పండి. తర్వాత ఎం చేయాలో చెప్తాను.”

“తప్పదా డాక్టర్?” అని సందేహంగా అడిగాడు.

“తప్పదు కచ్చితంగా చెప్పాల్సిందే.”

“సరే డాక్టర్ చెప్తాను.



ఆ రోజు నేను ఆఫీస్ పని మీద ముంబై కి వెళ్లి పని ముగించుకొని, ముంబై నుండి హైదరాబాద్ కి బయలుదేరాను. రాత్రి పుట ట్రైన్ తెల్లవారి కల్లా హైద్రాబాదు కి చేరుకొచ్చు, హాయిగా ట్రైన్ లోనే పడుకొవచ్చు అదీకాక ఆఫీస్ వాళ్ళ డబ్బులే కదా అని 3AC లో లోయర్ బెర్త్ బుక్ చేసుకున్న.

ట్రైన్ బయలుదేరే సమయం 11 :45 నిమిషాలు.

అయితే 11:30 కె ట్రైన్ ఎక్కి హాయిగా నా బెర్త్ లో పడుకున్నను. పడుకున్న కొంచం సేపటికి ట్రైన్ కదిలినట్టుగ అనిపించింది. హమ్మయ్యా ఇంకేం వుంది? తెల్లవారికి హైద్రాబాదు వెళ్లిపోతాం హాయిగా పడుకుందాం అనుకున్నను.. కొన్ని గంటల తరువాత, నన్ను ఎవరో కదిలిస్తున్నట్టు అనిపించింది, ఎవరా? అని చూస్తే నా ముందు సీట్ ఆయన.

“నేను వెంటనే క్యా హువా భయ్యా?” అని అడిగాను.. అప్పుడు అతను కోపంగా..

“ఆప్ హుంకో బహుత్ డిస్టర్బ్ కార్ రహే హై...”

ఆ మాటలు విన్న నేను “మెయిన్ క్యా కారా భయ్యా?”అనగా

“ఆప్ బడీ ఆవాజ్ సే ఖ్వార్రటే కార్ రహే హై”

“ఖ్హర్రటే?” అని ప్రశ్నించగా..

“స్నోరింగ్.” అని ఇంగ్లీష్ లో సెలవిచ్చాడు అతను

“ఓహ్ స్నోరింగ్ ఆ... సారీ భయ్యా.. సారీ..” అని నేను సంజాయిషీ కోరగా అతను సరే అని పడుకున్నడు..

ఇలా కొంచం సేపు తరువాత, తలకి బలంగా ఏదో తగిలినట్టు అనిపించింది. ఏంటా? అని కళ్ళు తెరిచి చూసేసరికి, నేను టాయిలెట్ ఎదురుగ నిల్చొని వున్నను.

ఇంతకి మీకు చెప్పడం మర్చిపోయా, నాకు నిద్రలో నడిచే అలవాటు కూడ ఉందండోయ్” అని తాపీగ చెప్పాడు గాజులు.

"ఆదిత్య కూడ వుందా? సరే చెప్పు తర్వాత ఏమైంది?” అని ఆసక్తి తో అడిగాడు ఆదిత్య

“అప్పుడు.. నా తలకి బలంగా తగిలింది ఆ టాయిలెట్ డోర్ అని తెలుసుకొని. అక్కడ్నుంచి నా బెర్త్ దగ్గరకి వెళ్దాం అని వెనుకకి తిరుగగా భోగి లో వున్న జనమంతా నన్నే చూస్తున్నరు. ఆమ్మో! అందరికి తెలిసిపోయిందని మనసులో అనుకోని.. సిగ్గుతోనే తలదించుకొని నా బెర్త్ దగ్గరకి వెళ్లి పడుకున్నను.

మళ్ళీ కొంచం సేపు పడుకున్నక, ఎక్కడ్నుంచో మళ్ళీ అరుపులు వినిపించాయి. ఏంటబ్బా? అని కళ్ళు తెరిచి చూస్తే, ఒక ఆవిడా గట్టిగట్టిగా అరుస్తుంది. ఎం అయ్యింది అని ఒక చెవు ఆమె మాటల వైపు వేయగా...

"యహాన్ క్యా హో రహ హై? యే ఆద్మీ ఇత్నా జోర్ సే ఖర్రాటే లేతేహై తో హం కైసే సో సక్తే హై? యే ఆద్మీ కో యహా సే, దూసరే కంపార్ట్మెంట్ కో భేజావ్” అని ఆమె అరుపులు వినిపించాయి. ఆమె నన్నే అరుస్తుందని నాకు అర్థం అయ్యింది. నేను మనకు ఎందుకు లే అని అటు ఇటు చూడకుండా మళ్ళీ పడుకున్నను.

కొంచం సేపు అయ్యాక, మళ్ళీ ఏదో శబ్దాలు. చాలా మంది అరుస్తున్నట్టు వుంది. ఇంతలో నన్ను ఎవరో కదిలిస్తున్నరు, ఎవరా అని లేచి చూస్తే టీసీ.

నేను వెంటనే లేచి “క్యా హువా సర్?” అని అడగగా..

“ఆప్ యహ బహుత్ హల్చల్ మనా రహే హై , ఆప్కో మే దూస్రా కంపార్ట్మెంట్ మే బెర్త్ దేతా హుం ఛలో..”

“నహి సర్, అబ్ సే కుచ్ తక్లిఫ్ నహి ఆయేగా.” అని టీసీకి చెప్పి, వెంటనే నా బెర్త్ మీద నుంచి లేచి అందరికి సారీ చెప్పి మళ్ళీ నా బెర్త్ లో నేను పడుకున్నను.

అంతే డాక్టర్, అదే నా సమస్య. ఇంకా నా సమస్య నయం అవ్వడానికి ఏధైనా పరిష్కారం చెప్పండి.

“ఆ? అదేంటి? అసలు ఎలా చనిపోయావో చెప్పలేదు. ముందు అది చెప్పు ఆ తర్వాత ని సమస్యకు పరిష్కారం చెప్తాను.” అని సందేహంగా అడిగాడు ఆదిత్య.

“వదిలేయండి డాక్టర్, చాలా వింతగా ఉంటుంది నా చావు”

“ఎం పర్లేదు కానీ చెప్పు.” అని తాపీగ అన్నడు ఆదిత్య

“సరే కానీయండి,

అలా అందరికి సారీ చెప్పి పడుకున్నక, కొంచం సేపు అంతా మాములు గానే వుంది. మళ్ళీ ఏంటో చల్లగా గాలి తగులుతుంది ఎదురునుంచి. ఏంటా అని చూసే సరికి కంపార్ట్మెంట్ డోర్ దగ్గర వున్నను, అదేంటి ఇక్కడున్నను? అని కంగారులో వెనకకి తిరిగి చూసే సరికి నా వెనక చాలా మంది జనం వున్నరు. అందరూ కోపంగా నన్నే చూస్తున్నరు. ఇంతలో ఒకావిడ..

“లాత్ మారో ఊసే బహార్ ఫీర్ జయేగా..”అనగానే నా వెనకున్న ఒ వ్యక్తి నన్ను ఒక్కటిచ్చే సరికి నేను దెబ్బకి బయట పడ్డ.. అంత స్పీడ్ లో ట్రైన్ లో నుంచి బయట పడితే ఇంక బ్రతికి వుంటానా? ” అన్ని చెప్పాడు తాపీగ

ఆ మాటలు విన్న ఆదిత్య ఆశ్చర్యం తో “ఏంటి? గురక పెట్టావ్ అని బయటకి తన్నేశారా?"

“అటు ఇటుగ అంతే డాక్టర్, గురక పెట్టానని బయటకి తన్నేసారు."

“హహహ... నీ కథ విన్నక నవ్వాలో ఏడవాలో అర్థం కావట్లేదయ్యా?” అని నవ్వుతూ అన్నడు ఆదిత్య

“నవ్వండి డాక్టర్ నవ్వండి. అందుకే చెప్పనని అన్నను.”

“మరి ఇంత వింతగా కూడ చనిపోతారని తెలీదు నాకు..”

“నాదేం చూసారు, ఇంకా చాలా వింత చావులు వున్నయ్.”

“అవునా ఏంటవి?” అని సందేహంగా అడిగాడు ఆదిత్య.

“1975 లో ALEX MITCHEL అని వ్యక్తి, టీవీ లో ఒక కామెడీ షో చూస్తున్నాదంట. అయితే కామెడీ షో చూస్తూ 25 నిమిషాలు నవ్వి నవ్వి గుండె ఆగిపోయి చనిపోయాడంట. ఆ తరువాత Alex Micthel వాళ్ళ ఆవిడా ఆ కామెడీ షో వాళ్ళకి లెటర్ పంపిందంట “మా ఆయన్ని చాలా హాయిగా చంపేశారు మీరు.. థాంక్ యు” అని.. హహహ..” అని నవ్వుకుంటూ చెప్పాడు గాజులు.

“హహహ... భలే ఉందయ్యా... ఇంకేం తెలుసు?”నవ్వుతూ అడిగాడు ఆదిత్య

“చాలా వున్నయ్.. గడ్డం ఎక్కువ పెంచుకొని, అదే గడ్డం కాళ్ల ఎదురు పడి కింద పడిపోయి తల పగలకొటుకున్నడు ఒకడు.. వాడి నాలుకను వాడే కొర్రుకోని ఇన్ఫెక్షన్ అయ్యి చనిపోయాడు ఒకడు, ఐస్క్రీం తిని ఒకడు, చాక్ పీస్ తిని ఒకడు, సరిగ్గా తినలేక ఒకడు, బాగా తిని ఒకడు అస్సలు అర్థం పర్థం లేకుండా చనిపోతున్నరు జనం. మీకో విషయం

తెలుసా, బాబర్ కొడుకు హుమాయూన్, మెట్ల మీద నుంచి పడి.. పోయాడంట, అలానే Jack daniels తెలుసా మీకు?

“తెలీదు. ఎవరు అయన?

“Jack daniels విస్కీ బ్రాండ్ ఓనర్ అండి. ఒకరోజు అయనా వాళ్ళ ఆఫీస్ స్టాఫ్ మీద కోపం వచ్చి, అయన రూమ్ లో వున్న బల్లను తన్నడంట, అయితే ఆ దెబ్బకి కాలుకి ముందు సెప్టిక్ అయ్యి, ఆ తరువాత ఇన్ఫెక్షన్ అయ్యి చనిపోయాడంట.. అస్సలు భలే కామెడీ డాక్టర్ గారు.” అని నవ్వుకుంటూ చెప్పాడు గాజులు

“హహహ.. చావుని కూడ మనం కామెడీగ వాడేసుకుంటున్నాం కదా. హహహ..” అని నవ్వుకుంటూ అన్నడు ఆదిత్య.

“సరే డాక్టర్ ఇంక నా గురక కి పరిష్కారం ఏదైనా చెప్పండి.”

“సరే చెప్తా విను...

మంతెన సత్యనారాయణ రాజు గారు చెప్పినట్టు, భూమి మీద 20,000 రకాల జబ్బులు వున్నయట అయితే అన్నిట్లో కంటే భిన్నమైనా జబ్బు గురక జబ్బు, ఈ జబ్బు వల్ల చాలా మంది దంపతులు విడాకులు కూడ తీస్కుంటున్నరంట తెలుసా?

అది కాక, ఒక్కో సంగీత వాయిద్యానికి ఒక్కో శబ్దం వచ్చినట్టు.. ఒక్కో మనిషికి ఒక్కో శబ్దం వస్తుందట.

"ఓహో... మరి నాకు ఎం శబ్దం వస్తుందో డాక్టర్, నాకు తెలీదుగా? ఒకసారి పడుకుంటాను. నా గురక మీరు వింటారా?” అని అమాయకంగా అన్నడు అతను.

"వామ్మో! ఒద్దులే కానీ, ముందు నా మాట వినవయ్యా...”

“చెప్పండి డాక్టర్”

"గురక బ్రతికి వున్నపుడు వస్తుంది కానీ చనిపోయాక కాదు. నువ్వు గురక వస్తుందేమో అని భయంతో అలా అనుకుంటున్నవు తప్ప ఏమి అవ్వట్లేదు. అసలు తిండి తిననపుడు, పొట్ట ఎందుకు వస్తుంది? కొవ్వు ఎక్కడ పడుతుంది? అసలు గురకే ఎందుకొస్తుంది? ఇక్కడ అసలు ఎవరికి గురకే రాదు. అంతా నీ భ్రమ"

"అంతేనా డాక్టర్? నా భ్రమే అంటారా?" అని గాజులు అడిగాడు ఆనందంగా

"కచ్చితంగా నీ భ్రమే, నువ్వు ఇంకా తాపీగ వుండు."

ఆ మాటలు విన్న గాజులు "థాంక్ యు డాక్టర్ అంటూ"ఆనందంతో ఆదిత్య దగ్గర నుంచి వెళ్ళిపోయాడు.

అతన్ని చూసి ఆదిత్య నవ్వుకుంటూ ముందుకు సాగాడు..

# 9. పద్మ

కొంచం సేపు తరువాత..

ఇంతలో ఎక్కడ్నుంచో గట్టిగ అరుపు వినిపిస్తుంది. ఆదిత్య అటు ఇటు చూసాడు కానీ ఎవరు కనిపించలేదు. ఏదో ఒక మగ గొంతు అస్పష్టంగ వినిపిస్తుంది. ఒకటి రెండు నిముషాలు వినిపించి, ఆ తర్వాత ఆగిపోయాయి. ఏమో లే అనుకుంటూ మళ్ళీ నడవసాగాడు ఆదిత్య.

మళ్ళీ అరుపులు వినిపించాయి, ఈసారి బాగా స్పష్టంగా వినిపిస్తున్నయి. అదే మగ గొంతు, "చిత్ర..చిత్ర.." అని అరుస్తున్నడు. ఎటు చుసినా మనుషులు మాత్రం కనపడట్లేదు. కొంచం కొంచంగా ఆ అరుపులు దగ్గరకి వస్తున్నయ్, కానీ ఎవరు కనపడట్లేదు ఆదిత్యకి. ఆదిత్యకి భయం వేసింది, కాళ్ళు చేతులు ఆగలేదు. ఎం అవుతుందో అర్థం కాక, అక్కడ్నుంచి దూరంగా వెళ్ళడానికి ప్రయత్నించాడు.

కానీ ఎటు కదల లేకపోయాడు. ఎవరో తననీ కట్టేసినట్టు, అలా వుండిపోయాడు. తాడులు మాత్రం లేవు కానీ అలానే శిలా లాగ వుండిపోయాడు. ఆదిత్యకి ఒళ్ళంతా చెమటలు పట్టేసాయి, ఇంతలో అరుపులు ఆగిపోయాయి. అప్పుడు ఆదిత్య

"ఎవరు, నన్ను ఇలా కట్టేసారు. నాకు భయం వేస్తుంది, నన్ను వదలండి. జాను? జాను? ఒకవేళ జోక్ అయితే, చాలు ఇంక నాకు భయం వేసింది బయటకి వచెయ్యి"

ఏ చప్పుడు లేదు.

మళ్ళీ అరుపులు వినిపిస్తాయి. "బాబు గారు, తొందరగా వెళ్ళండి. అమ్మగరు ఎక్కువ సేపు తట్టుకోలేరు." అనే అరుపులు వినిపిస్తున్నాయి




ఇంతలో మళ్ళీ హోరునా గాలి వీచింది. మబ్బులు ఇంతకు ముందు కంటే గట్టిగా శబ్దాలు చేస్తున్నయి. వాతావరణం మళ్ళీ మారుతుంది, ఈసారి ఎం అవుతుందో అని భయపడుతూ ఆలోచించు కుంటూ ఉన్నడు ఆదిత్య.

చిటికెలో, ఆదిత్య తెల్లటి శున్యం నుంచి వేగంగా వెళ్తున్న పాత అంబాసడర్ కారు డ్రైవర్ సీట్ పక్క వున్న సీట్లో కూర్చొని వున్నడు. రాత్రివేళ రోడ్ అంత నిర్మానుషంగా వుంది, చల్లగా వర్షం పడే సూచనగా ఉన్నట్టుంది.

కార్ డ్రైవరు సీట్ లో ఒకాయనా దాదాపు 30,33 వయసు ఉండొచ్చు, జమీందారు లాంటి దుస్తులు ధరించి కారుని నడుపుతున్నడు. వెనక సీట్ లో ఒక గర్భిణీ స్త్రీ పురిటి నొప్పులతో కొట్టు మిట్టాడుతుంది. ఆమె పక్కనే, ఒక ఆమే కూర్చుంది, ఆదిత్యకి చికట్లో ఆమె మొహం కూడ సరిగ్గా కనపడటం లేదు. డ్రైవర్ సీట్ లో కూర్చున్న వ్యక్తి మొహం మాత్రమే కనిపిస్తుంది.

ఇంతలో ఆ మగమనిషి “చిత్రా.. ఎం కాదు నీకు. వచ్చేసాం హాస్పిటల్ దగ్గరికి, ఇంకో పది నిమిషాల్లో వెళ్ళిపోతాం నువ్వు కంగారు పడకు.

వెనకు వున్న ఇంకో ఆమె "బాబు గారు? అమ్మగరికి నొప్పులు బాగా ఎక్కువ వస్తున్నట్టు వున్నయండి."ఓర్చుకోలేక పోతున్నరు.

"ఒక పది నిముషాలు పద్మ, వచ్చేసాం అని నువ్వు ధైర్యం చెప్తావుండు ఇంతలో హాస్పిటల్ కి వెళ్ళిపోతాం."

సరే బాబు గారు.

వెనక వున్న పద్మ, ఆమెకి ధైర్యం చెబుతూవుండగా, కారు ఎందుకో నెమ్మది అయ్యింది.

ఏమైంది బాబు గారు అని పద్మ అడుగగా...

"వుండు పద్మ వచ్చేస్తున్న, ఒక్క నిమిషం" అని కారు దిగి బయటకి వెళ్ళాడు, బాబు గారు.

ఆదిత్య బాబు గారితో పాటు బయటకి దిగి చూస్తే. పెద్ద పెద్ద లైట్లు తమ వైపే వస్తున్నయ్, దూరంగా డప్పుల శబ్దాలు కూడ వినిపిస్తున్నాయి. బారి జనల గుంపు తమవైపే వస్తుంది. ఏదో పెళ్లి ఊరేగింపు అనుకుంట అని మనసులో అనుకున్నాడు ఆదిత్య.

ఇంతలో ఆ బాబు గారు లైట్ల దగ్గరికి పరిగెత్కుంటూ వెళ్లి, అక్కడ ఒకాయన్ని పిలిచి.

"ఏవండీ మా ఆవిడికి పురుటి నొప్పులతో బాధ పడుతుంది, హాస్పిటల్ కి తీసుకెళ్తున్నాం, కొంచం మీ వాళ్ళని జరగమనండి. మాకు ఇంకో దారి కూడ లేదు" అని అడిగాడు. ఇంతలో అతను క్యా? అని బదులిచ్చాడు.

"ఓహ్ మీకు తెలుగు రాదా..?" అని బాబు గారు కంగారుగా అడగగా..

అక్కడున్న పెద్ద మనిషి ... "తెలుగు? నో గుజరాతి తాపీగా సామాధానం చెప్పాడు ఆ పెద్ద మనిషి.

అప్పుడు బాబు గారు "మై వైఫ్ ప్రెగ్నెంట్, హాస్పిటల్ జారే" అని అన్నడు

అప్పుడు ఆ పెద్ద మనిషి..ఆశ్చర్యం తో "ఓహ్.. ప్రేగ్నన్ట్ హాస్పిటల్ గోగో"

"ఓయ్ జగత్, మెహక్... కార మాతే జాగ్య అపో (కారుకు దారి ఇవండీ)" అని గుజరాతి తో వాళ్ళ వాళ్ళందరికి అరిచి చెప్పాడు. "తిక చే" అని వారు పెద్ద మనిషికి బదులిచ్చి అందరికి జరగమని చెప్పారు. ఒక్కక్కరు మెల్లగా దారి ఇస్తుండగా, బాబు గారు ఆదిత్య కారు దగ్గరకి పరిగెత్తుకుంటూ వచ్చి, కారు ఎక్కారు.

ఇంతలో వెనకున్న పద్మ.. "బాబు గారు ఇంకా ఎక్కువ సేపు ఓపికగ అమ్మగరు ఉండలేరు, బిడ్డ బయటకి వచ్చేటట్టుగ వున్నడు." అని కంగారుగ చెప్పగా..

"అయిపోయింది పద్మ అయిపోయింది.. రెండు నిముషాలు వెళ్ళిపోతాం" అని కారు ముందుకు తీశారు బాబు గారు. ఆ పెళ్లి వాళ్ళు అందరూ కారు కి దారి ఇచ్చారు. ఇంతలో ఒకతను తాగేసి హఠాత్తుగా రోడ్ మీద కిందపడిపోయాడు. వేగం లో వున్న, కారు అతని కాలు మీదకి ఎక్కేసింది. వెంటనే కారు ఆపి బాబు గారు. "సారీ భయ్యా" అని అతని కారు కింద నుంచి బయటకి లాగటం మొదలు పెట్టాడు. ఇదంతా చుసినా అతని బందు మిత్రులు, బాబు గారి మీదకి ఒక్కసారిగ ఎగబడ్డారు. ఒకరి తరువాత ఒకరు ఆక్రోషం తో తమ వాడిని కారుతో తొక్కేసాడు అని తిట్టడం మొదలు పెట్టారు, అంతలోనే ఒకరిద్దరు చెయ్యి చేసుకున్నరు, ఒకరి తరువాత ఒకరు బాబు గారిని కొడుతుండగా బాబు గారు తప్పించుకోడానికి ప్రయత్నించాడు కానీ చాలా మంది అయిపోయే సరికి, ఏం చేయలేకపోయాడు.. ఇంతలో గట్టిగ అరుపు వినిపించింది...

"బాబు గారు? మీకు మగ బిడ్డ పుట్టాడు, కానీ అమ్మగరు చనిపోయారు." అని ఏడ్చుకుంటూ చెప్పింది.

ఆ మాట విన్న బాబు గారి గుండె వెంటనే ఆగిపోయింది, అక్కడిక్కడే చనిపోయారు బాబు గారు. అదంతా ఆదిత్య చూస్తూండగా, బయటకి దిగిన పద్మ ఎవరో కాదు, యవ్వనం లో వున్న పనిమనిషి పద్మ గారు. అంటే పుట్టినా మగ పిల్లాడు తానే అని తనకు అర్ధం అయ్యింది. కారు లో చనిపోయినా చిత్ర గారు తన తల్లి అని, కారు బయట వాళ్ళందిరితో తన్నులు తీని చనిపోయిన ఆ బాబు గారు తన నాన్న అని తెలుసుకొని అక్కడికక్కడే పడిపోయాడు.

ఆదిత్య కంటి నుంచి కన్నీటి ధారలు కారాయి. అమ్మ నాన్న అని ఏడిచాడు, ఏడుస్తుండగానే మళ్ళీ లోకం మారిపోయింది.

తెల్లటి శున్యం లోకి రావడం తెలుసుకొని "ఏంటి జాను ఇది? ఎలా చనిపోయారో చూపించడానికి తీస్కోచ్చావా? లేదా నేను ఎలా పుట్టానో చూపించడానికి తీస్కోచ్చావా? పాపం జాను... నా వళ్ళ ఇద్దరు చనిపోయారు. ఎం బ్రతుకు జాను నాది, పుట్టినప్పుడే తల్లిదండ్రుల్ని చంపేసాను. పెద్దయ్యక మిమ్మల్ని చంపేసుకున్నను. నా వల్లే జాను ఇదంతా.." అని ఏడుస్తుండగా

జాహ్నవి ఆకాంక్ష నడుస్తూ తన దగ్గరికి వచ్చారు. వాళ్ళిద్దరిని చూసిన ఆదిత్య పరిగెత్తుకుంటూ వాళ్ళ దగ్గరికి ఇద్దరినీ కౌగిలించుకున్నడు. అక్కి మొహమంతా ముద్దులు పెట్టి...

"ఏంటి ఇది? జాను ఏంటి ఇది? నా జీవితం ఏంటి ఇలా అయిపోయింది.

ఎన్ని కలలు కన్నాను, అమ్మ నాన్న లేకా నువ్వు అక్కి లేక ఎందుకు ఈ బ్రతుకు."ఇంతలో వెనకు నుంచి ఒక ఆడ గొంతు వినిపించింది. "అమ్మ నాన్న లేరా? ఇక్కడే వున్నాం కదా."

# 10. సూర్య, చిత్ర

ఆదిత్య వెనక్కి తిరిగి చూస్తే వెనక ఆదిత్య తండ్రి సూర్య, తల్లి చిత్ర ఆదిత్య ని చూస్తూవుంటారు.

తల్లిదండ్రులని చుసినా ఆదిత్య కి కన్నీరు ఆగక వాళ్ళ దగ్గరికి వెళ్ళి ఇద్దరినీ గట్టిగ కౌగించుకున్నాడు.

"అమ్మ.. నాన్న...నన్ను క్షమించండి మీరు లేరు అన్నను."

ఇంతలో చిత్రమ్మ..

"ఊర్కో నాన్న ఏడవకు, అందరం ఉన్నాంగ నీతో పాటు ఇక్కడ. ఎవడకు."అప్పుడు ఆదిత్య సూర్య గారి వైపు చుసి.

"నన్ను క్షమించండి నాన్న, జాహ్నవి అక్కిని జాగ్రత్తగా చూసుకోలేక పోయాను."

"ఎం కాదు లే రా, నువ్వు బాధ పడకు. నువ్వు లేకపోతే ఏ, మేం వున్నాం కదా." అప్పుడు ఆదిత్య

"మిమ్మల్ని కలుస్తానని ఎప్పుడు అనుకోలేదు. మీరు లేని లోటు ఎప్పుడు వుంది నాకు. ఎన్ని కోట్లు వున్న మీరు లేరనే కలత, నన్ను ఎప్పుడు వదిలి వెళ్లలేదమ్మ."

"అందరూ అమ్మలు వాళ్ళ పిల్లలకి గోరుముద్దలు కలిపి పెడుతుంటే నాకు ఎన్ని సార్లు ఏడుపొచ్చింది తెలుసా? ఎన్నో సార్లు ఏడ్చాను నాన్న, నాకు సైకిల్ నేర్పించే వాళ్ళు ఎవరు లేరని. నన్ను కొట్టేవాళ్ళు ఎవరు లేరని, ఆదిత్య చేయాలి ఇది చేయకూడదు అని మంచి చెడు చెప్పవాళ్లు కూడ ఎవరు లేరని ఎన్నో సార్లు బాధపడ్డాను. శ్రీనివాస రావు బాబాయ్ వున్నరు కానీ, మీ లోటు ఆయన తీర్చలేదు కదా" ఆ మాటలు విన్న చిత్రమ్మ.



“బాధపడకు నాన్న, నిన్ను మేము పైనుంచి చూస్తూనే వున్నాం రా. మేము లేకుండానే, ఇంత పెద్దవాడివి అయ్యావు. నీకింద ఎంతో మంది డాక్టర్లు పని చేస్తున్నరంటే మాకు అంతకన్న ఇంకేం కావాలి నాన్న. ఇంక జాను అక్కి లని చూడు, మేము ఎంత కష్టపడినా జాహ్నవి లాంటి అమ్మాయిని నీకు తీసుకురాగలమా? మాకు చాలా సంతోషం గ వుంది నాన్న. మేము లేకపోయినా, చాలా బాగా పెరిగి పెద్దవాడివి అయ్యావు. ఇంక మేము ఉంటే ఇంత బాగా పెంచేవాళ్ళమో కాదో. చాలా గర్వాంగా ఉంది రా మాకు.”

వాళ్ళ మాటలు అయిపోయాక... జాహ్నవి ఆదిత్య ని పిలిచింది.. ఆదిత్య జాహ్నవి దగ్గరకి ఏడ్చుకుంటూ వెళ్లగా

“ఏయ్ ఆదిత్య ఎందుకు ఏడుస్తున్నవ్, మేము వచ్చేసాం కదా? నీకోసం అత్త మమ్మయ్య కూడ తీస్కోచ్చాం కదా?” ఆ మాటలు విన్న ఆదిత్య.

“ఆ తీస్కోచ్చారు. స్కూల్కి వెళ్లొస్తాం అన్న ఇద్దరు మళ్ళీ కనపడకుండా పోతే ఎలా ఉంటాడో తెలుసా? నిన్ను తలుచుకోని రోజు లేదు. ప్రాణం దేహం వదిలి పోయినట్టు అనిపించేది. మీరు లేరన్న ఊహ కూడ నేను తట్టుకోలేక పోయాను.”

ఇంతలో అక్కి.."ఇంకా STOP dady, Why are you crying? మేం వచ్చేసాం కదా..."

అక్కి ని చుసినా ఆదిత్య.. అక్కిని ఎత్తుకొని... “I miss you రా అక్కి”

“I miss you too dady, but you don’t look good when you are crying, so stop crying OK?”

“సరే అక్కి” అని కళ్ళుతుడుచు కొని

“సరే పదండి, వెళ్ళిపోదాం ఇక్కడ్నుంచి.”

“హహ్హాహ్... అలా కుదరదు ఆదిత్య.”

“కుదరదా? ఎందుకు కుదరదు. లేదంటే నేనే ఉండిపోతా ఇక్కడ.”

“అది కూడ కుదురదు. మేము చనిపోయాం ఆదిత్య నీకు నచ్చినా నచ్చకపోయినా, ఇది నిజం. మేము నీతో వెళ్లడానికో, నువ్వు మాతో వుండటానికో, నువ్వు ఇక్కడికి రాలేదు.

“ఏదైనా కానీ మీరు నాతోనే ఉండాలి జాను.”

“ఆదిత్య. చెప్పేది వినండి. మీరు మమల్ని కలవక ముందు, కొన్ని సంఘటనలు చూసారు కదా?”

“అవి సంఘటనలు కాదు ప్రమాదాలు. మనుషులు చేసే ప్రమాదాలు.”

“ఆ అవును. మనుషులు చేసినవే. మేము అవి మీకు కావాలని చుపించాము. ఆ మనుషులు, నా కోలిక మీదే మిమ్మల్ని కలిసి ఆ సంఘటనలు చూపించారు.”

“అవునా? ఎందుకు? నేనేం చేయగలను?”

“మేం ఇక్కడికి వచ్చాక తెలిసింది, ఈ ప్రపంచం లో ఎన్ని తప్పులు జరుగుతున్నయో అని, కానీ చనిపోయాక తెలిసి ఎం ప్రయోజనం? అన్ని చూడగలం, వినగలం, కానీ ఎం చేయలేము. ఎం మార్చలేము. తప్పు చేస్తుంటే చూడగలము కానీ ఆపలేము. అలాంటి ఎన్నెనో చూస్తూ ఉండలేక పోయాను. ఏదోకటి చేయాలి అనుకున్నప్పుడే, నీకు యాక్సిడెంట్ అయ్యి నువ్వు కోమా లోకి వెళ్ళావ్. నేను ఎం చేయలేకపోతున్ననే అని బాధ పడుతుంటే. ఇక్కడ వున్న కొంతమంది చెప్పారు నాకు, మనవాళ్ళు ఎవరైనా కోమాలో వున్నపుడు, మనం భలంగా కోరుకుంటే కోమాలో వున్న వ్యక్తి ఆత్మ మనలోకం లోకి మన కోలిక మేరకు వస్తుంది అని. మీరు వస్తారని ఇక్కడున్న వాళ్ళ కోరికను బాధలు తీరుస్తారని. ఇక్కడ చాలా మంది ఎదురు చుస్తున్నరండి.”

“ఇక్కడ ఎంత మంది వున్నరు? అమ్మ నాన్న నువ్వు అక్కి ఏ కదా?”.

“కాదు”.

“మరి?” అని ఆదిత్య ప్రశ్నించగా, మళ్ళీ హోరునా గాలి వేస్తుంది. మబ్బుల శబ్దాలు క్షణం క్షణం కి పెరుగుతున్నయి. అటు ఇటు చూసే లోపల కనుమేర చూపులో ఎక్కడ చుసినా జనమే, తెల్లటి శున్యం జన సమూహం తో నిండిపోయింది. అప్పుడు జాహ్నవి

“ఇంతమంది ఉన్నాం ఆదిత్య. ఎన్నో కలలు, ఎన్నో ఆశల మధ్య కొట్టుమిట్టాడుతున్న జీవితాలు, అకస్మాత్తుగ అంతం అయిపోయాయి. ఇతరుల స్వార్ధం వల్ల కొంతమంది, చిన్న చిన్న తప్పిదాల వాళ్ళ చనిపోయినా వారు కొంతమంది, పసిగొడ్డులని కూడ చూడకుండా రాక్షసుల వల్ల చనిపోయినా వారు ఇంకొంతమంది. ఇలా చాలా మంది వున్నరు ఆదిత్య. రాక్షసులు తిరుగుతున్నరు, ఆదిత్య భూమి మీద. వేరే వాళ్ళ వల్ల, ఏ ఒక్కరు ఇక్కడికి రాకుండా నువ్వే చూసుకోవాలి.”

“నేనా? ఎలా చేయగలను నేను?”

"మేము నీకు సహాయం చేస్తాము."

"అవునా ఎలా?"

"మేము నీతో మాట్లాడాలి అనుకున్నపుడు, ఇందాక జరిగినట్టే గాలి హోరునా వీస్తుంది, మబ్బుల శబ్దం వస్తుంది. అలా జరిగిన వెంటనే నువ్వు ఎక్కడికైనా చీకటిలోకి వెళ్లి కళ్ళుమూసుకో.. మా మాటలు నీకు వినిపిస్తాయి"

"ఓహ్.. ఒకే. మరి నేను మిమ్మల్ని చూడాలి అనుకుంటే"

"నీ కలలోకి మేము వస్తూనే ఉంటాం ఆదిత్య"

"కానీ, ఇంకో సారి ఎవ్వరు వేరే వాళ్ళ స్వార్ధం వళ్ళ చనిపోకూడదు. ప్రతి జీవితానికి ఒక అర్ధం ఉంటది, అది మధ్యలోనే ముగిసిపోకూడదు. నా కోసం, ఆక్కి కోసం, అత్త మామయ్యల కోసం, మన కోసం, ఎంతమందిని కుదిరితే అంత మందికి సహాయం చెయ్యి ఆదిత్య. అపుడే మా చావుకి ఒక అర్ధం ఉంటుంది."

"సరే జాను, అలానే చేస్తాను. మిమ్మల్ని మించింది నాకైనా ఏముంటది. అవును ఇంతకీ మీరు ఎలా ఇక్కడికి వచ్చారు? నేను మార్చురీకి వెళ్లే సరికి మీరు చనిపోయి వున్నరు."

"ఆ... ఆ రోజు నేను అక్కిని స్కూల్ లో డ్రాప్ చేయడానికి వెళ్తుండగా, రోడ్ మీద ఒక ముసలావిడ, రోడ్ దాటుతుంది. మేము కొంచం వేగంగానే వున్నాం, ఆమె కూడ దూరంగానే వుంది. ఆమెని మేము చాలా సునాయాసంగా దాటేయొచ్చు, కానీ ఇంతలో ఆమె కారు ముందు వచ్చేసింది. తప్పించబోయి ఆమెను గుద్దేసాము అదే వేగంతో డివైడర్ ని కూడ ఢీ కొట్టాము. బండి గాల్లోకి ఎగిరింది, ఇద్దరం అక్కడిక్కడే..."

"ఒహ్హా.. మిమ్మల్ని కాపాడుకోలేక పోయా సారీ జాను. అవును ఇంతకీ ముసలావిడ గుద్దెము అన్నరు కదా ఆమె సంగతి ఏంటి?"

“ఆమె కూడ చనిపోయింది, ఆదిత్య మా వల్ల. నేను అంతగా మదన పడటానికి ముఖ్య కారణం అదే.”

“నాకేం పర్లేదు బాబు” అంటూ ఆ ముసలావిడ అంత మంది జనం మధ్యలో నుంచి ముందుకు వచ్చింది.

“అయ్యో! క్షమించండి అమ్మ. మా వాళ్ళ వళ్ళ మీకు ఇలా జరిగింది.”

“ఎం పర్లేదు బాబు. మాది ఎలా అయినా నిరుపేద కుటుంబమే, నా కొడుకు కోడలి కష్టార్జితం వాళ్ళకే సరిగ్గా మూడు పూటలు తినడానికే సరిపోవట్లేదు. నేను వాళ్ళ దగ్గర వుండి భారం అయిపోయాను. అందుకే నేను ఎక్కడికైనా వెళ్ళిపోదాం అని రోడ్ మీద కి వచ్చాను ఇంతలో ఇలా జరిగింది.”

“సరే ఆదిత్య ఇంకా నువ్వు వెళ్లాల్సిన. టైం వచ్చింది. మేము నీకు కనిపిస్తుంటే ఉంటాం ఆదిత్య. జాగ్రత్త.”

“జాను. నా వాళ్ళ కాదు రా మీరు లేరన్న జీవితంలో నాకు వుండబుద్ధి కాదు” అప్పుడు అక్కి

“డాడీ మేము ఎక్కడికి వెళ్లట్లేదు. ఎప్పుడు మీతో ఉంటాం కదా?”

“అవును ఆదిత్య మేము ఎప్పుడు నీతోనే ఉంటాం, జాగ్రత్త.”

“అమ్మ, నాన్న, అక్కి అందరూ జాగ్రత్త జాను.”అనేసరికి మళ్ళీ శబ్దాలు వినిపిస్తాయి, అక్కడున్న మనుషులందరూ మాయం అయిపోయారు. తెల్లగా వున్న వాతావరణం నల్లగా మారిపోయింది.

# 11. మధ్య తరగతి కుటుంబం

ఆదిత్య కోమా లో నుండి బయటకి వచ్చినా 40 రోజుల తర్వాత...

మారుమూల ఊరు ప్రాంతం.

సాయంత్రం 4 గంటలు.

చిన్న పెంకుటిల్లు వంటగది లో ఇంటి ఆవిడా ఏదో పని చేస్కుంటూ.

"ఏవండీ... ఏవండీ... ఎవరో తలుపు తడుతున్నటున్నరు చూడండి. అబ్బా! ఒరేయ్ సౌండ్ తగ్గించరా" అని వాళ్ళ పెద్ద కొడుకుని అరుస్తుంది.

"ఏవండీ. ఎవరో తలుపు తడుతున్నటున్నరు చూడండి"

టీవీ ఎదురుగ వున్న బల్ల మీద కూర్చున్న ఇంటి ఆయన లెగిసి, తలుపు తెరిచాడు.

ఎవరు లేరె, అరే ఇదేంటి ఏదో కవర్ వుంది అని మనసులో అనుకున్నడు ఆశ్చర్యం తో

"యేవే, ఏదో కవర్ వుందే ఇక్కడ"

"మన ఇంటికి కావరా? చూడండి ఏముందో"

ఇంతలో టీవీ దగ్గర నుంచి కొడుకులు, వంటగది నుంచి భార్య ఇంటి ఆయన దగ్గరకి వచ్చి ఏముందో అని ఆశక్తిగ ఎదురు చూస్తున్నారు..

తెల్ల కవర్ లోపల రెండు 1000 రూపాయిల నోట్ల కట్టలు.

నలుగురు ఆశ్చర్యంలో వుండగా. అప్పుడు "ఏంటండీ ఇది?" అని ఇంటి ఆవిడా వాళ్ళ ఆయన్ని అడుగగా... అప్పుడు ఆయన.

"నాకేం తెలుసే"

"నాన్నోయ్, కింద ఏదో పేపర్ పడింది" అప్పుడు కిందపడిన ఆ పేపర్ ని ఇంటిఆయిన చూసీ

"ఒరేయ్ ఇది ఏదో లెటర్ లాగ వుంది రా పెద్దోడా, నువ్వు చదువు."

లెటర్ లో..

"మా వళ్ళ మీ కుటుంబానికి తీరని నష్టం జరిగింది. మమల్ని క్షమించండి.

మీరు ఆర్థికంగా కష్టాల్లో వున్నరని, మీ అమ్మ గారి ద్వారా మాకు సమాచారం అదింది. కావున మా నుంచి మీకో చిరు కానుక."

"అంతే నాన్న"

"యేవే ఎంటె ఇది?"

"దేవుడు మన బాధలు చూడలేక ఇచ్చాదేమోనండి."

అలా మాట్లాడుకుంటూ సంబరమాశ్చర్యంలో మునిగిపోయింది ఆ కుటుంబం.

"నేను బ్రతకాలంటే వేరే వాళ్ళని మోసం చేయాలి అని ఒకడు.

ఎవడు ఎలా పోతే నాకేంటి, నా ఆనందమే నాకు ముఖ్యం అని ఇంకొకడు.

ఎవరికి వారు వాళ్ళ స్వార్ధం కోసం బ్రతుకుతుంటే, మనుషులు చనిపోక ఇంకేం చేస్తారు.

నీకు నువ్వు మోసం చేసి వెళ్లిపోతే, ఆ బాధ తో ఆత్మహత్య చేసుకుంటారు కొంతమంది.

నీకు నువ్వు మోసం చేసి వెళ్లిపోతే ఆ బాధ తో మనుషులంటేనే కోపం వచ్చి వేరేవాళ్లని రేప్లు చేసుకుంటూ చంపుకుంటూ వెళ్ళిపోతారు ఇంకొంత మంది.

తెలుసో తెలికో మనమే చాలా మంది క్రిమినల్స్ ని తాయారు చేస్తున్నాం.

ఈ జీవితంలో మనకు నచ్చినట్టుగ మనం బ్రతకొచ్చు, కానీ మన చర్యలు వేరే వాళ్ళని ఏ ఇబ్బంది పెట్టనంత వరకే.

కారు కానీ బైక్ కానీ ఎంత వేగంగా అయినా నడుపుకోండి, కానీ ఎవ్వరిని ఢీ కొట్టనంతవరకే.

కత్తి పట్టుకున్నవాడు కత్తి తోనే చస్తాడు, ఆశాలెక్కువున్న వాడు ఆ ఆశల వల్లే చస్తాడు, అలానే నువ్వు ఒకడి దగ్గర దోచుకుంటే ఇంకొకడు నీ దగ్గర దోచుకుంటాడు. అది సహజం.

ప్రతి చర్యకి దానికి సమానమైనా ప్రతిచర్య ఉంటది.

జాగ్రత్త."

–ఇట్లు **రోహిత్ కట్ట**